ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts

సంపుటి - 02 సంచిక -249 | పేజీలు - 12 వెల - 03/- | ఆదివారం 21 డిసెంబర్ 2025

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత ఎపి

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ**

**ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం**



అనకాపల్లి,**డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. మిగతా 2లో...

# మీకు యోగి ట్రీట్‌మెంటే కరెక్ట్

## జగన్ అండ్ కోకు డిప్యూటీ సీఎం పవన్ వార్నింగ్

**రౌడీల విషయంలో రాజకీయ నిర్ణయం తీసుకుంటే మీ పరిస్థితి ఏంటి?**

**మళ్లీ మేమొస్తాం.. జైలుకు పంపుతాం వంటి బెదిరింపులకు మేం భయపడం**

**బలమైన నక్సలిజమే కకావికలమైంది.. మీరెంత?**

**గీత దాటి మాట్లాడితే మీ చేతుల్లో గీతలు తీసేస్తాం**

**అంబేడ్కర్, గాంధీ, పొట్టిశ్రీరాములుకు కులం అంటగడితే భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్య**

**అమరజీవి జలధార పథకానికి శంకుస్థాపన**



2లో.




# సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేశ్ హామీ

**79వ రోజు ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ**



మంగళగిరి **డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**
గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం 79వ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విన్న లోకేశ్ పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్‌ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.మిగతా 2లో...

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం

**అసెంబ్లీలో చట్టాన్ని తెస్తాం**

**అన్ని మతాలను సమానంగా గౌరవించాలి**

**మైనారిటీల సంక్షేమ పథకాలు ఎవరి భిక్షకాదు..వారి హక్కు**

**క్రిస్టియన్, ముస్లిం శ్మశానవాటికల సమస్యలు పరిష్కరిస్తాం**

**క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి**

**పాల్గొన్న మంత్రులు, ఉన్నతాధికారులు, క్రిస్టియన్ పెద్దలు**



హైదరాబాద్**డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో అన్ని మతాలను గౌరవిస్తూ, అందరికీ సమాన అవకాశాలు కల్పించటమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరి మతాన్ని వారు ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించా లని సూచించారు. ఎవరైనా ఇతర మతాలను కించపరుస్తూ మాట్లాడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు అసెంబ్లీలో చట్టాన్ని తెస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించా రు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మంత్రులు అజహరుద్దీన్, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ%% రాష్ట్రంలో మత ప్రాతిపదికన దాడులు చేసేందుకు ప్రయత్నించిన వారిని తమ ప్రభుత్వం అణచివేసిందని గుర్తు చేశారు. మైనారిటీలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు ఎవరి దయాదాక్షిణ్యాలు కాదనీ, అది వారి హక్కు అని స్పష్టం చేశారు. క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చారుమిగతా 2లో...

# విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

**తాళ్లపాలెంలో ముస్తాబుకు చంద్రబాబు శ్రీకారం**



అనకాపల్లి**డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు.మిగతా 2లో...

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ జడ్జి బదిలీ

**జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం.. మరింత జాప్యం!**

**నాంపల్లి సీబీఐ కోర్టుకు కొత్త న్యాయమూర్తి నియామకం**

**విచారణ మరోసారి మొదటి నుంచి మొదలయ్యే అవకాశం**

**డిశ్చార్జ్ పిటిషన్లతోనే ఏళ్లుగా కొనసాగుతున్న జాప్యం**



2లో.

# మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది

**అధికారంలో ఉన్నా లేకపోయినా జనం జగన్ వెంటే ఉన్నారన్న సజ్జల**

**ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేయాల్సినంత చేశారని ప్రశంస**

**ప్రచారం ఆశించకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కితాబు**



**అమరావతి డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**
వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మిగతా 2లో...

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి**

**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



విజయవాడ,**డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. మిగతా 2లో...

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత ఏపి





(మొదటి పేజి తరువాయి)

పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డర్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# మీకు యోగి ట్రీట్‌మెంటే కరెక్ట్

రాజమహేంద్రవరం, **డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** 'ప్రభుత్వం తలచుకుంటే 48 గంటల్లో.. కిరాయి గ్యాంగ్‌లను మెయింటెన్ చేసే వ్యక్తుల చుట్టుపక్కల ఎవరెవరు ఉన్నారు.. వాళ్ల పేరేంటో కనుక్కొని ఒక పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే ఏమవుతారో ఆలోచించండి. అక్కడి వరకు తీసుకెళ్లకండి. మళ్లీ మేమొస్తాం. అందరినీ జైలుకు పంపిస్తాం అనే బెదిరింపులకు మేం భయపడం. కానీ అధికారులు భయపడుతున్నారు. ఎందుకంటే వాళ్ల వెనుక చాలామంది రౌడీలు ఉంటారని చెవిలో చెబుతున్నారు. ఇంత కిరాయి హంతకులు ఉన్నారంటే మీకు యోగి ఆదిత్యనాథ్ ట్రీట్‌మెంటే కరె క్ట్. రౌడీయిజం అన్నవాడి కాలుకు కాలు, కీలుకు కీలు మడతపెట్టి మూలన కూర్చోపెడితేనే తెలిసొస్తుంది. కరడుగట్టిన వామపక్ష తీవ్రవాదులతో మనం ఏకీభవించవచ్చు.. ఏకీభవించకపోవచ్చు. అలాంటి బలమైన నక్సలైట్ల ఆర్గనైజేషనే కకావికలం అయిపోయింది. మీ రెంత' అని వైసీపీ అధినేత జగన్ అండ్ కోకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో ని పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడా రు. 'ప్రతిపక్ష హోదా కూడా లేని గత సీఎం పార్టీ వాళ్లు చాలా మాట్లాడుతూ ఉంటారు.

వాళ్లకు ఒకటే చెబుతున్నా.. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ బెదిరింపులకు, దౌర్జన్యాలకు మేం భయపడలేదు. మీరు బాధ్యతగా మెలగకుండా ఒక్కొక్కరినీ చంపేస్తాం.. మ ళ్లీ మేం వస్తాం అని అంటున్నారు. పిఠాపురం వంటి చోట చిన్నపిల్లల మధ్య క్యాస్ట్ ఫీలింగ్ తెచ్చారు. మీ రాజకీయాల కోసం మాట్లాడడానికి వేరే దారులులే వా? సిగ్గుందా? కాంట్రాక్టులు చేస్తే జైలులో పెడతామని బెదిరిస్తున్నారు. మేమేం మారలేదు గుర్తుపెట్టుకోండి. అలా బెదిరించే సమూహం ఎవరైనా సరే.. నాకు అధికారం ఉన్నా, లేకున్నా ఎప్పుడూ పవన్‌లాగే ఉంటాను. భయపడను. ఇంట్లో నుంచి బయటకు వచ్చేటప్పుడు తిరిగి వెళ్తామో లేదో అని డిసైడ్ అయ్యే వెళతాం' అని అన్నారు.

## 2027కు అమరజీవి జలధార పూర్తి

'అమరజీవి జలధార ప్రాజెక్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఐదు జిల్లాల్లో రూ.7,910 కోట్లు ఖర్చుపెడుతున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా 30 ఏళ్లలో 1.2 కోట్లమందికి దాహం తీర్చాలని సంకల్పించాం. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకార సోదరులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఎక్కువ తీర ప్రాంతాలతో కలిపి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందివ్వడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉం ది. 2027 నాటికి పనులు చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. గతంలో పాలకులు జలజీవన్ మిషన్‌లో ఇంటింటికీ ట్యాప్‌లు వేశారు. కానీ నీళ్లు ఇవ్వలేదు. రోడ్లు, జలజీవన్ మిషన్‌లో నాణ్యత లోపిస్తే కఠిన పనిష్మెంట్ ఉం టుంది. నాడు బూర్గుల రామకృష్ణారావు తెలుగు వారందరూ ఏకంగా కావాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి సీఎం పదవి త్యాగం చేశారు. తెలుగుజాతి, తెలుగు ఆత్మగౌరవం అని మాట్లాడడానికి మూలకారకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు. వాటర్ గ్రిడ్‌కు ఏ పేరు పెట్టాలని ఆలోచిస్తే అమరజీవి పేరు తప్ప ఇంకేమీ రాలేదు. హక్కుల కోసం పోరాడేవారిని ఆరాధించాను. అందువల్లే.. పార్టీ పెట్టి పదేళ్లు అయినా సీట్ల విషయంలో తగ్గాను. అమ్మేశానని ఒకడు, దిగజారిపోయానని ఇంకొకడు అన్నాడు. అమరజీవి జలధార సాక్షిగా చెబుతున్నా.. రాష్ట్రానికి మంచి జరగాలని, ప్రజలకు మంచి జరగాలని మాత్రం ముందుకు వస్తున్నాను. నాకు స్వార్థం లేదు. ప్రధానమంత్రి కూడా నేనున్న సభలకు రావడానికి ఆలోచించాల్సి వస్తోంది. ప్రధాని భద్రత చూసే స్పెషల్ ప్రొటక్షన్ ఫోర్సు... తమకు ఇబ్బంది అవుతుందని, తోసుకుని ముందుకు వచ్చేస్తున్నారని, మీ వాళ్లకు బాధ్యత చెప్పండి అని అంటుంటారు.' అని అభిమానులకు పవన్ చెప్పారు.

## 35 కోట్లతో కొండగట్టులో మండపం

'తెలంగాణలోని కొండగట్టు అంజన్న అంటే నాకు ఇష్టం. దర్శనానికి వెళ్తే భక్తులు 2 వేలమందికి దీక్షా విరమణ మండపం కావాలని చెప్పారు. 96 గదుల ఈ మండపం కోసం రూ.35.19 కోట్లతో టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు, పాలకమండలికి కృతజ్ఞతలు.' అని పవన్‌కల్యాణ్ అన్నారు.

## పద్ధతులు మార్చుకోండి

'మీ ఆకు రౌడీలు అంటే అధికారులు కూడా భయపడుతున్నారు. సామాజిక మాధ్యమాలు, విదేశాల్లో కూర్చుని మాట్లాడేవాళ్లతో సహా ఇక్కడ కూ ర్చుని భవిష్యత్‌లో మేమొస్తాం.. ఏదో చేస్తాం అంటున్నారు. మీరు వచ్చినపుడు ఏం చేశారు? బెదిరిస్తే భయపడతాం అనుకుంటున్నారా? పార్టీ పెట్టి వచ్చామంటే సమాజం, ప్రజలు, రాష్ట్రం, దేశం మీద ఎంత కమిట్‌మెంట్ ఉండాలి. పద్ధతులు మా ర్చుకోండి. ఒక మాట అనాలంటే అనండి.. తప్పేమీ లేదు. కానీ గీతలు దాటి మాట్లాడితే మీ చేతులు ఇక ముద్రలు వేయడానికి ఉండవు. మీ చేతుల్లో గీతలు తీసేస్తాం. సీఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన కలెక్టర్ల మీటింగ్‌లో రాష్ట్రంలో రౌడీయిజం, బెదిరింపులు వద్దని చెప్పాను. వైసీపీ నేతలకు చెబుతున్నా. వైసీపీ నుంచి మా పార్టీలోకి కొందరు నేతలు వచ్చారు. వాళ్లు బ్యాలెన్స్‌గానే ఉన్నారు. కానీ మీరు పాత పద్ధతిలోనే ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు.' అని పవన్ అన్నారు.

# చొరబాటుదారుల ఏరివేతకే ఎస్ఐఆర్..

## కాంగ్రెస్‌పై మోదీ ఫైర్



గువాహటి:**డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**ఎన్నికల ప్రక్రియలో చొరబాటుదారులను దూరంగా ఉంచేందుకే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎన్నికల కమిషన్ చేపట్టిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అయితే చొరబాటుదారులను కాపాడేందుకు కొందరు ద్రోహులు ప్రయత్నిస్తున్నారని తప్పుపట్టారు. చొరబాట్లను నిలిపివేసేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోందని చెప్పారు. అసోంలోని గువాహటిలో శనివారంనాడు జరిగిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, అసోం, ఈశాన్య రాష్ట్రాలకు దశాబ్దాలుగా కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ చేసిన తప్పిదాలను తాను సరిదిద్దుతున్నానని చెప్పారు.'కాంగ్రెస్ ప్రభుత్వాలు అసోం, ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధికి నోచకుండా పాపం మూటకట్టుకున్నాయి. తద్వారా ఐక్యత, భద్రత, సమగ్రత పరంగా దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. కాంగ్రెస్ హయాంలో దశాబ్దాలుగా హింస కొనసాగుతూనే ఉంది. ఆ పరిస్థితిని గత పది, పన్నెండేళ్లలో అధిగమించి ముందుకు వెళ్తున్నాం. ఈశాన్య రాష్ట్రాల్లో హింసాత్మకంగా పేరుపడిన పలు జిల్లాలు ఈరోజు అభివృద్ధి బాట పడుతున్నాయి' అని మోదీ అన్నారు.చొరబాటు దారులకు కాంగ్రెస్ కొమ్ముకాసేదని, అడవులు, భూములు ఆక్రమించుకుని, అసోం భద్రత, ఉనికికి ప్రమాదకరంగా మారిన చొరబాటుదారులకు కాంగ్రెస్ రక్షణ కల్పించేదని ప్రధాని అన్నారు. దశాబ్దాలుగా ఈశాన్య రాష్ట్రాల్లో జరిగిన ఈ పొరపాట్లను బీజేపీ ప్రభుత్వం సరిదిద్దుతోందని అన్నారు.కాగా, ప్రధాని అసోం పర్యటనలో భాగంగా గౌహతిలోని లోకప్రియ గోపీనాథ్ బార్దోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని శనివారంనాడు ప్రారంభించారు. రూ.4,000 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఈ టెర్మినల్ ఏడాదికి 1.3కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుంది.

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ జడ్జి బదిలీ

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం.. మరింత జాప్యం!

**అమరావతి డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తి బదిలీ కావడంతో, దశాబ్దాలుగా సాగుతున్న విచారణ మరింత ఆలస్యం కానుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నాంపల్లి సీబీఐ కోర్టు న్యాయమూర్తిగా ఉన్న రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త న్యాయమూర్తిగా పట్టాభిరామారావును నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుత న్యాయమూర్తి ఈ నెల 22వ తేదీ తర్వాత రిలీవ్ కానుండగా, 29వ తేదీలోపు కొత్త న్యాయమూర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో కొత్తగా బాధ్యతలు చేపట్టే న్యాయమూర్తి కేసును మళ్లీ మొదటి నుంచి అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇది విచారణ ప్రక్రియపై ప్రభావం చూపిస్తుందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

గతంలో కూడా పలుమార్లు న్యాయమూర్తులు మారడం వల్ల జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ముందుకు సాగడం లేదనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఈ కేసులో దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్ల విచారణే ఇంకా పూర్తికాలేదు. ప్రధాన కేసు ట్రయల్ దశకు వెళ్లకుండా ఈ పిటిషన్లు అడ్డంకిగా ఉన్నాయని, వ్యూహాత్మకంగానే కేసులో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ కేసును వేగంగా విచారించి తీర్పు వెల్లడించాలని గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆచరణలో అవి అమలు కావడం లేదు. తాజా పరిణామంతో విచారణ ఎప్పుడు పూర్తవుతుందనే అంశంపై మళ్లీ అనిశ్చితి నెలకొంది. కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే న్యాయమూర్తి అయినా విచారణను వేగవంతం చేస్తారా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ఇతర మతాలను కించపరిస్తే శిక్షిస్తాం



(మొదటి పేజి తరువాయి)

మానవ సేవే మాధవ సేవగా భావించి, ప్రేమను పంచి, శాంతిని పెంచాలనే సూక్తిని ఏసుక్రీస్తు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారని కొనియాడారు. ద్వేషించే వారిని సైతం ప్రేమించాలంటూ ఆయన మానవాళికి మంచి సందేశమిచ్చారని తెలిపారు.జీసస్ జన్మించిన డిసెంబర్ నెలలోనే కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మించారనీ, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం కూడా ఇదే నెలలో ఏర్పడిందని గుర్తుచేశారు. ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వంతో పోటీపడి విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకొని పేదలకు అందించా యని కొనియాడారు. ఎవరెన్ని విధాలుగా ఇబ్బంది పెట్టినా, తమపై ఎంత దుష్ప్రచారం చేసినా, ఓర్పు, పట్టుదలతో శాంతిని కాపాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కల్పించామన్నారు.

50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను అందించి పేదల కుటుంబా ల్లో వెలుగులు నింపామన్నారు. ఆనాడు ఆహార భద్రత చట్టాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందనీ, ఈ రోజు అదే పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3.10 కోట్ల మంది పేదలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నామని వివరించారు. రైతు రుణమా ఫీ చేసి, సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించటం ద్వారా వ్యవసాయాన్ని పండగ చేశామన్నారు. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించిందనీ, దానిలోని అంశాలను అమలు చేయటం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని చెప్పారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన చిన్నారులకు సీఎం క్రిస్మస్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేశ్ హామీ

(మొదటి పేజి తరువాయి)

ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని, వైసీ పీ హయాంలో ఆ సర్క్యులర్‌ను అమలు చేయకపోవడంతో తీ వ్రంగా నష్టపోయామని వాపో యారు. టీడీపీ సానుభూతిపరులమనే కక్షతో వైసీపీ హయాం లో అప్పటి ఎమ్మెల్యే కాపు రామ చంద్రరావు ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్లా బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైసీపీకి చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలేనికి చెందిన ఎం.శారదాంబ, ఎం.సునీత కోరారు.

# మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు.

అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు.జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# విద్యార్థుల్లో వ్యక్తిగతపరిశుభ్రతే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపొందించే కార్యక్రమమని పేర్కొంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్‌ను సీఎం ముందు తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

(మొదటి పేజి తరువాయి)

కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే ప్రధాన లక్ష్యం

## ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

## కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 20)**
రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ లు జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వారు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధుల్లో జిల్లా పోలీసు అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు.





మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగం (ఓవర్ స్పీడ్), అధిక లోడ్ (ఓవర్ లోడ్)తో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని అధికారులు పేర్కొంటూ, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రజలను కోరారు.

# హిందూ సమ్మేళన జయప్రదం చెయ్యాలి

## గుంతకల్ మాజీ ఎమ్మెల్యే కోట్రికే మధుసూదన్ గుప్తా



**గుత్తి డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ క్రీడా మైదానంలో రేపు జరగబోయే హిందూ సమ్మేళనం ఏర్పాట్ల పనులను శనివారం గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భారత దేశ సమైక్యతకు ప్రతిరూపం హిందూ సమ్మేళనం అన్నారు. ప్రతీ మనిషి వారి విధానాలు సక్రమంగా అలవర్చుకోవాలన్నారు. సనాతన ధర్మం ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. రేపు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఉదయం 9 గంటలోపు పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహానికి ప్రతి ఒక్కరు చేరుకోవాలని, అక్కడి నుండి గాంధీ సర్కిల్,రాయల్ సర్కిల్ వరకు అక్కడనుండి ఫుట్బాల్ గ్రౌండ్ వరకు ర్యాలీగా హిందువులతో కలిసి భారీ ఎత్తున ర్యాలీ చేపడుతున్నామని అనంతరం ఉదయం 10 గంటలకు ఫుట్బాల్ గ్రౌండ్ నందు భారీ ఎత్తున భారీ సభ నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నారాయణ గుప్తా, ఇసికెల గోపాల్, బీసీ వెంకప్ప, వెంకటేశ్వర రెడ్డి,మారాకుల రమణ, సుధాకర్,మహేష్ రెడ్డి,నాగయ్య,పిల్లెలి కృష్ణయ్య,సతీష్, శ్రీనివాసులు,రామకృష్ణ,పద్మ వాణి బాబు,మహర్షి స్కూల్ వేదమూర్తి, విద్యాధర్ మరియు కార్యనిర్వాహకులు, హిందూ బంధుమిత్రులు పాల్గొన్నారు.ဂ

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో

# సదరం నూతన సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ప్రారంభం

### వైద్య సేవల్లో వేగం, పారదర్శకతకు ఆధునిక టెక్నాలజీ తోడ్పాట ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డా. లక్ష్మీబాయి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 20)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కొత్తగా ప్రవేశపెట్టిన సదరం నూతన సాఫ్ట్‌వేర్పై ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యులు, వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీబాయి మాట్లాడుతూ, నూతన సాఫ్ట్‌వేర్ ద్వారా వైద్య సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించడమే లక్ష్యమని తెలిపారు. పేషెంట్ డేటా ప్రాసెసింగ్ సులభతరం అవడంతో పాటు అన్ని విభాగాల మధ్య సమన్వయం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, సైకియాట్రీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, పీడియాట్రిక్స్, ప్లాస్టిక్ సర్జరీ, ఆప్తాల్మాలజీ తదితర కీలక విభాగాలకు చెందిన వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సదరం నూతన సాఫ్ట్‌వేర్‌లో పేషెంట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ అప్‌డేషన్, డయగ్నస్టిక్ రిపోర్టుల అప్‌లోడ్, ఇంటర్–డిపార్ట్‌మెంట్ కమ్యూనికేషన్, రియల్ టైమ్ అప్‌డేట్స్ వంటి ఆధునిక ఫీచర్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. శిక్షణలో భాగంగా వైద్యులకు డేటా



ఎంట్రీ విధానం, కేస్ వివరాల అప్‌లోడ్, రిపోర్ట్స్ జోడింపు, విభాగాల వారీగా రికార్డు మేనేజ్‌మెంట్, పేషెంట్ వివరాల సమగ్ర అప్‌డేషన్ వంటి అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. నూతన సాఫ్ట్‌వేర్ అమలుతో ఒకే ప్లాట్‌ఫామ్‌లో పేషెంట్ హిస్టరీ, రిపోర్టులు, చికిత్స వివరాలను సులభంగా పరిశీలించి త్వరిత నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని డా. లక్ష్మీబాయి తెలిపారు. వైద్యులు కూడా ఈ సిస్టమ్ వలన తమ పని తీరు మరింత సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో ప్రతి విభాగానికి ప్రత్యేక మాడ్యూల్స్‌పై డెమో ప్రదర్శనలు నిర్వహించగా, రాబోయే రోజుల్లో ఆసుపత్రిలోని అన్ని యూనిట్లలో ఈ నూతన సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.
ఈ శిక్షణ కార్యక్రమంలో ఆసుపత్రి సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ బాల, సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ చాంద్‌తో పాటు పలు విభాగాల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తి కోటను సందర్శించిన పి వి కే కే పాలిటెక్నిక్ విద్యార్థులు



**గుత్తి డిసెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని గుత్తి కోటను సందర్శించిన పి. వి. కే. కే. పాలిటెక్నిక్ మెకానికల్ బ్రాంచ్ విద్యార్థుల గుత్తి కోట సందర్శన. గుత్తి కోట చేరుకొన్న కాలేజీ బృందానికి ఘనంగా స్వాగతం పలికిన సంరక్షణ సమితి బృంద సభ్యులు. ఈ సందర్భంగా గుత్తి కోట చరిత్ర, ప్రాసస్యం,థామస్ మన్రో ప్రస్థానం తెలియజేసిన గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, సమితి సభ్యులు, పురావస్తు సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలనా వారోత్సవము ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకు అర్జీలు స్వీకరించబడును

## గ్రామాలలో సుపరిపాలన ప్రచారం



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున,సుపరిపాలన వారోత్సవాలు డిసెంబర్ 19వ తారీఖు నుండి 25వ తారీకు వరకు మండల కార్యాలయంలో వివిధ గ్రామాల నుండి వచ్చే అర్జీలు స్వీకరించబడును ఈ విషయమై ప్రతి ఒక్క గ్రామానికి అవగాహనకల్పించడం జరిగింది,అందరు పంచాయతీ అభివృద్ధి అధికారులకు గుడ్ ఈవెనింగ్ గుడ్ గవర్నెన్స్ గురించి మీ గ్రామంలో అవేర్నెస్ కల్పించగలరు అలాగే అర్జీలు మండల కార్యాలయంలో ఇవ్వమని మీయొక్క గ్రామాల సచివాలయ ఎంప్లాయిస్ ద్వారా ఆవేర్నెస్ కల్పించగలరు

# శుభ్రతే మెరుగైన వైద్య సేవలకు పునాది: డా. లక్ష్మీబాయి

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 20)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి ఆధ్వర్యంలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. లక్ష్మీబాయి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఒక చెట్టు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కట్టుబడి పనిచేయాలని సూచించారు.
అలాగే ఆసుపత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ అత్యంత కీలకమని, ప్రతి సిబ్బంది నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వ్యర్థాల వేరుచేయడం, సరైన నిర్వహణ విధానాలను అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రి సదరం బ్లాక్ వద్ద వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటినట్లు తెలిపారు.
ప్రజలకు అందించే వైద్య సేవల్లో శుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నాగేశ్వరరావు, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, ఏ ఆర్ ఎం ఓ డా. క్లింటన్, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వకల్ మండల కేంద్ర సచివాలయంలో ఆధార్ నమోదు అప్‌డేట్ సేవలు గత 5 నెలలుగా పూర్తిగా నిలిచిపోయాయి



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
కారణం: GPS చార్జర్ / అడాప్టర్ పనిచేయకపోవడం ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి నాగరాజు ని సంప్రదించగా, బడ్జెట్ లేదని గ్రామస్తులే పరికరాలు కొనిపెట్టాలనినిర్లక్ష్యంగా, అవమానకరంగా స్పందించారు. అలాగే, డిజిటల్ అసిస్టెంట్ సంబంధిత ఉన్నతాధికారితో మాట్లాడితే, ప్రభుత్వ భాగాలు ఎప్పుడు వస్తాయో తెలియదనికార్యదర్శితో మాట్లాడినా గ్రామ ప్రజల సమస్యను



పట్టించుకోవడం లేదని తెలిపారు. దీనివల్ల తీవ్రంగా ప్రభావితమవుతున్న సేవలు:విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ పథకాలు – పింఛన్లు బ్యాంక్, రేషన్, ఆరోగ్య సేవలు పిల్లల నమోదు %ం% అడ్మిషన్లుఒక చిన్న పరికరం సమస్య వల్ల మండల స్థాయి సచివాలయంలో నెలల తరబడి సేవలు నిలిచిపోవడం చాలా బాధాకరం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు దీనిపై ఉన్నత అధికారులు స్పందించాలని ఓర్వకల్ గ్రామ ప్రజలు అధికారులను కోరడం జరుగుతుంది

# విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు పునాది వేయాలి

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 20)**
విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తేనే భవిష్యత్తులో స్వచ్ఛమైన నగరం, ఆరోగ్యకరమైన సమాజం, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో "పర్యావరణం అవకాశాలు" అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. తడి–పొడి చెత్త వేర్పాటు, ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణ, పునర్వినియోగ విధానాలు, హరిత ఇంధన వినియోగం, వర్షపు నీటి సంగ్రహణ, నీటి శుద్ధి కేంద్రాల ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు





స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల నుంచే పర్యావరణ పరిరక్షణ అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందని, పర్యావరణాన్ని కాపాడే ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ మల్లికా బేగం, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ సొసైటీ నిర్వహిస్తున్న

# ర్యాలీలో ఐలు పాల్గొనదు

### ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈరమాసప్ప, సతీష్

**అనంతపురం క్లాక్ టవర్, డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ నిర్వహిస్తున్న ర్యాలీకి ఆల్ఇండియా లాయర్ యూనియన్ ఐలుకి సంబంధం లేదని ఓ ప్రకటనలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈరమాసప్ప, సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్, సీనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం ఐలు సంఘం అనేక రూపాల్లో



పోరాటాలు చేస్తోందన్నారు. గతంలో జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం, జూనియర్ న్యాయవాదులకు న్యాయ మిత్ర పథకం ద్వారా రూ.10 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారిని కలిసి వినతిపత్రం అందజేసమని తెలిపారు. అందులో భాగంగా బార్ అసోసియేషన్ లో వినతి పత్రాలు, కరపత్రాల విడుదల, అనేక నిరసనలు చేసామన్నారు. న్యాయవాదుల కోసం ఇంటి స్థలాలు కేటాయించాలని పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా నిర్వహించామని, ఐలు సంఘం నాయకులను సంప్రదించకుండా వారు చేస్తున్న కార్యక్రమానికి ఐలు మద్దతిస్తున్నట్లు కరపత్రాలను వారు ముద్రించుకొని ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక ప్రస్తుతం అనంతపురం అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ర్యాలీలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు పాల్గొనదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఐలు నాయకులు, న్యాయవాద మిత్రులు, జూనియర్ న్యాయవాదులు, ఈ ర్యాలీకి ఐలు సంఘానికి సంబంధం లేదని అందరూ గమనించగలరని విన్నవించారు.

## అభివృద్ధి కావాలంటే ఆదోని జిల్లా కావాలి






**చిప్పగిరి, డిసెంబర్, 20,( రిపబ్లిక్ న్యూస్)** మన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఆదోని జిల్లా కావాలని చిప్పగిరి మండల జనసేన కన్వీనర్ కె.చిరంజీవి తెలిపారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈరోజు ఆలూరు లో జరుగు రిలే నిరాహార దీక్షలో ఆరు మండలాల జనసేన అధ్యక్షులు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప ఆదేశాలు మేరకు ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ రంజిత్ మరియు జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేయడం జరిగిందని, ఈ కార్యక్రమంలో హాలర్వి మండల జనసేన పార్టీ అధ్యక్షులు చంద్ర, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవరకొండ, సరోజమ్మ ,హెడ్మాస్టర్ ఉచ్చిరప్ప, ఆర్మీ అంజి, ఈ నిరాహార దీక్షలో పాల్గొన్నారని చిప్పగిరి మండల జనసేన అధ్యక్షుడు కే.చిరంజీవి తెలిపారు.

# ఆదోని జిల్లా ఖాయం

## కోనేరు నాగేంద్ర ప్రసాద్.



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 20,(రిపబ్లిక్ న్యూస్)**
ఆదోనిని జిల్లా చేయాలి.. బనవాసి ప్రభుత్వ భూముల్లో జిల్లా కేంద్ర కార్యాలయాలు ఏర్పాటుచేయాలి.. ఆవిధంగా చేస్తే ఆదోని నుండి ఎమ్మిగనూరు మీదుగా మంత్రాలయం వరకు అభివృద్ధి చెందుతుందని నేను గత కొన్నేళ్లుగా ప్రజలకు తెలుపుతూనే ఉన్నాను. అప్పుడు ఏమి స్పందించని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే నాగేశ్వర రెడ్డి ఇప్పుడు ఆదోని జిల్లా కాకుండా ఎమ్మిగనూరుని జిల్లా చేయాలని.. ఇది తన "స్వార్థం" అని గొప్పగా చెప్పుకుంటున్నాడు. మరి ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి చెప్పాడా? జిల్లా లోని ఇతర తెలుగుదేశం నాయకులకు తెలిపాడా? అంతేకాదు.. ఆదోని రెవెన్యూ డివిజన్ లోని ఏ నియోజకవర్గం ఎమ్మెల్యే గాని, ఇతర తెలుగుదేశం నాయకులు గాని నాగేశ్వర రెడ్డి ప్రతిపాదనకు మద్దతు తెలపలేదు. ఎమ్మిగనూరు లో కూడా ఆదోని జిల్లా కావాలనే ఉద్యమం చేస్తున్నారు. ఆదోని జిల్లాని అడ్డుకోవడానికి ఎమ్మెల్యే నాగేశ్వర రెడ్డి ప్రయత్నిస్తున్నాడన్న విమర్శ చేసుకుంటున్నారు. అసలు.. నాలుగు నియోజక వర్గాల ఇష్టాన్ని కాదని చంద్రబాబు నాయుడు నాగేశ్వర రెడ్డి కోసం ఎమ్మిగనూరుని జిల్లాగా ప్రకటిస్తాడా? తనకు ఎన్టీఆర్చంద్రబాబు కుటుంబాలతో ఎంతో సాన్నిహిత్యం ఉందని చెప్పుకొనే నాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరుని జిల్లాగా ఇప్పటికే ప్రకటించుకొని రావాల్సి వుండింది. ఒక్కసారిగా మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదోని జిల్లా సాధనపై భారీగా మద్దతు తెలపడంతో నాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు జిల్లా ప్రతిపాదన తెచ్చాడన్నది స్పష్టం అవుతోంది. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదోనిని జిల్లాగా ప్రకటించకపోతే.. పార్టీలోనే బేధాభిప్రాయాలు వచ్చి పార్టీ నష్టపోవాల్సి వస్తుంది. నాగేశ్వర రెడ్డి, ఆయన ప్రేరేపిత అనుచరుల లో తప్ప ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల లో కూడా ఆదోని జిల్లాగా కావాలనే ఉంది. ఆదోని జిల్లా కావడం ఖాయం.. బనవాసి లో జిల్లా కార్యాలయాలు వచ్చే విధంగా నాగేశ్వర రెడ్డి తో సహా అందరూ సహకరించాలి.

# ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే నిరాహార దీక్షలు

### నిరాహార దీక్షలకు మద్దతుగా దివ్యాంగుల సాధికారత ఫొరం (డి ఈ ఎఫ్)

**ఎమ్మిగనూరు, డిసెంబర్, 20,(రిపబ్లిక్ న్యూస్):** 11వ రోజుకు చేరుకున్న ఆదోని జిల్లా నిరాహార దీక్షలు ఈరోజు ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో దివ్యాంగుల సాధికారత ఫొరం %ణజుఖీ% నాయకులు నిరాహార దీక్షలకు మద్దతు తెలిపి నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది ఈ దీక్షలను ఉద్దేశించి డిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని జిల్లాగా చేయాలని ఆదోని జిల్లా చేస్తే వలసల భారం తగ్గుతుంది అని మన పశ్చిమ ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనటువంటి నిరక్షరాస్యత మన ప్రాంతంలోనే కొట్టుమిట్టాడుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా జిల్లా అయిందంటే మన ప్రాంతానికి పరిశ్రమలు రావడం జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశం




ఉంటుందని మన ఆదోని ప్రాంతం నుండి కర్నూలు ప్రాంతానికి వెళ్లాలంటే 150 కిలోమీటర్లు ఉండడం జరుగుతుంది ఎన్ని కిలోమీటర్లు ఉండటం వలన ప్రజలకు పశ్చిమ ప్రాంతంలో ఏవైనా ప్రమాదాలు జరిగిందంటే కర్నూల్ నగరానికి తీసుకు వెళ్లేసరికి మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అదే ఆదోని జిల్లా అయిందనుకో వివిధ వైద్యానికి సంబంధించినటువంటి అభివృద్ధి చెందడం జరుగుతుందని మన ప్రాంతంలో పనులు లేక ప్రజలు వలసలకు వెళ్లడం జరుగుతుంది పిల్లను ఎక్కడ వదిలే వెళ్లాలో అర్థం కాక వారి చంటి పిల్లలతో సహా వలసలకు తీసుకువెళ్లడం జరుగుతుంది ఇలా పిల్లల్ని తీసుకొని వెళ్లడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోవడం జరుగుతుందని వారు అన్నారు జిల్లా వచ్చిందంటే ఈ ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి పదంలో నడుస్తాయని వారు ఆశా భావన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లా చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు వెంకటేశ్వర్లు రామకృష్ణ ఎర్రి స్వామి చిన్నప్ప రామదాసు రంజాను విజయ్ నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు

# మైనారిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

### యం.యం.డి.ఇమామ్ -ఎం.పి జన్మదినం సందర్భంగా నోటు పుస్తకాలు అందజేత

**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గారిని వారి స్థానిక కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి ఆయన జన్మదిన శుభ సందర్భంగా నోటు పుస్తకాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (యం.యం. డి. ఏ ) ద్వారా నగరంలో మైనార్టీ ప్రజలు అధికంగా ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. అందులో భాగంగా మైనారిటీ ప్రజల సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఉద్యోగ శిక్షణ తరగతుల అవసరాలను తీర్చడానికి ఒక కేంద్రంగా మైనారిటీ భవనం ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ





భవనం ద్వారా మైనారిటీ యువతకు శిక్షణ, వృత్తి విద్యా కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు, మతపరమైన కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడుతుందని సూచించారు. ప్రస్తుతం సరైన స్థలం, సమావేశ మందిరం లేకపోవడం వల్ల పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల నగరంలో మైనారిటీ భవన నిర్మాణం కోసం తగిన స్థలాన్ని కేటాయించి, రాష్ట్ర ప్రభుత్వం తరపున మైనార్టీ భవన నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేయగా... ఈ విషయం పై సానుకూలంగా స్పందించి, అందుకు అనుగుణంగా పవన నిర్మాణం చేపడితే నగర మైనార్టీలకు చిరస్మరణీయంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం నగర మైనార్టీ ప్రజల తరపున ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (యం.యం.డి.ఏ) సంస్థ ద్వారా ఒక జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (మైనార్టీ) సభ్యుడిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గారిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసినట్లు యం.యం.డి.ఇమామ్ మీడియాతో తెలిపారు. ఈ విషయం పై ఆయన సానుకూలంగా స్పందించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### 0 -5 ఏళ్ల వయసు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్







**అనంతపురం వైద్యం, డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** నేడు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు.నేడు నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం అనంతపురం నగరంలో ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన పల్స్ పోలియో ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి.. ర్యాలీలో పాల్గొన్నారు.

**హౌస్ టు హౌస్ యాక్టివిటీని నిర్వహిస్తాం**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 2,84,774 మంది చిన్నారులు (0-5 సంవత్సరాల




మధ్య) ఉన్నారని, జిల్లాలోని 31 మండలాల పరిధిలో 51 పిహెచ్సిలు, 25 యూపీహెచ్సీలు, 6 పిపియూనిట్లు కలుపుకుని మొత్తం 82 యూనిట్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1,451, అర్బన్ ప్రాంతాల్లో 334 కలుపుకొని మొత్తం 1,785 పోలింగ్ బూత్ లలో పల్స్ పోలియో నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం 5,247 మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. బూత్ యాక్టివిటీని డిసెంబర్ 21వ తేదీన నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలి పోయిన వారికి హౌస్ టు హౌస్ యాక్టివిటీని 22, 23 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలోనూ ఐఇసి కార్యక్రమాలను చేయించడం జరుగుతుందని, చిన్నారులు ఎవరు మిస్ కాకుండా, అందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, హెచ్ ఈ ఈ ఓ త్యాగరాజు,పి యం ఓ నాగన్న,డిప్యూటీ హెచ్ ఇ ఈ గంగాధర్, వెంకటేష్,వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ డి ఎస్ వి రాజు, ఏ ఎస్ ఓ ప్రవీణ్,కిరణ్ కుమార్, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళిత మాదిగ కు జాతీయ ఫెలోసిప్ అవార్డు అందుకున్న సోమ సుందరం ఎమ్మార్పీఎస్

### సోమ సుందరంకు సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డి పోగు కళావతి

**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లాకు చెందిన సోమ సుందరందళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అవార్డ్స్ కర్నూల్ నగరానికి చెందిన అశోక్ నగర్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు నాయకులు సోమసుందరం మాదిగకు దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీలో డిసెంబర్ 12 12 25న అవార్డ్స్ అందజేశారు భారతీయ దళిత సాంఘిక అవార్డు దేశవ్యాప్తంగా ఎంపికైన ఏకైక మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి రాష్ట్ర అధ్యక్షులు నాయకులు సోమసుందరం వ్యవస్థాపక అధ్యక్షులుగా ప్రభుత్వాలతో అనేక పోరాటాలు చేసి దళితులకు అందవలసిన ఫలాలను అందించడంలో ఎనలేని కృషి చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తూనే ఉన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబు జగజీవన్ రావు ఆశయాల సాధన కోసం అలుపెరుగని నిరంతరం



పోరాటం చేస్తూ ఉన్నారు ఎస్సీ వర్గీకరణ కోసం రిజర్వేషన్ కోసం అనేక నిరాహార నిరాహార దీక్షలు చేసి రాష్ట్ర దేశ రాజకీయాలలో ఎమ్మార్పీఎస్ కు చెరగని ముద్ర వేశారు వర్గీకరణ సాధించారు ఇందుకుగాను భారతీయ దళిత సాహిత్య ఆకాండమీ గుర్తించి ఈ అవార్డు ఎంపిక చేసి ప్రధానం చేశారు ప్రస్తుతం అంటరానితనం రూపు మార్పడంలో తనదైన శైలిలో కృషి చేస్తూ నిమగ్నమై ఉన్నారు ఎస్సీ ఎస్టీ బీసీలకు కోసం పోరాడుతూనే న్యాయవాదిగా అణగారులకు కులాల పక్షాన పోరాడుతూ ఉన్నారు 1994 నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిరంతరం ప్రభుత్వాలతో తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు ఆ అవార్డు అందజేశారు భారతీయ దళిత సాహిత్య అకాండమీ భారతీయ అధ్యక్షులు ఎస్పీ సుమా అక్షర అందజేశారు ఈ ప్రోగ్రాం లో ఈ అవార్డులు బాబు జగజీవన్ రావు మనుమడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాశం అంబేద్కర్ ఈ అవార్డు అందజేశారు ఆంధ్రప్రదేశ్ ఈ కార్యక్రమం జరిగిన శుభ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు రెడ్డి పోగు కళావతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని సుధాకర్, రవణమ్మ, శార, సంజీవరాజు, మధు, త్రిపుర, విజయ, ఎమ్మార్పీఎస్ కు సంబంధించిన నాయకులు నాయకల్లు సోమ సుందరంకు శాలువాలు పూలదండలు వేసి ఆయనను సన్మానించారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర

**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలోని పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు ఎంపీడీవో లీలా మాధవి, ప్రిన్సిపల్ జయప్రకాశ్ లు ఆవరణంలో పలు మొక్కలను నాటారు. అనంతరం శుభ్రత పరిశుభ్రత పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ అధికారి బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# భవ్య యాజమాన్యం 104 ఎం. ఎం.యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా కూటమి ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి

**చిత్తూరు ప్రతినిధి డిసెంబర్20(రిపబ్లిక్ న్యూస్)**



రాష్ట్ర 104 ఉద్యోగుల సమస్యలను అధికారులకు తెలియజేసినందుకు 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం జరిగింది వెంటనే ఇచ్చిన లెటర్ రద్దు చేసుకుంటూ డ్యూటీ ఎక్కించాలి 104 ఉద్యోగులకు భవ్య యాజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలి 104 ఉద్యోగులకు గత యాజమాన్యం ఇచ్చిన విధంగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలి పూర్తిస్థాయిలో 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలి భవ్య యాజమాన్యం 7 నెలలు పూర్తయిన కానీ ఇప్పటివరకు ప్లే స్లిప్పులు నియామక పత్రాలు మరియు ఐడి కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వాలి గ్రామీణ ప్రాంతాలలో 104 సంజీవినిగా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న 104 గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులతో బీపీ, షుగరు, మరియు ఫిట్స్ ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికీ మందులు పూర్తిస్థాయిలో అందేలాగా ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి గత అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిస్థాయిలో ఇప్పించి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి.పైన తెలిపిన సమస్యలు పరిష్కారం కొరకు పై అధికారులు కి పంపించమని ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో 104 సిబ్బంది పాల్గొన్నారు

# AP SCPCR ఇంటర్వ్యూలు నాలుగో రోజు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్, సభ్యుల నియామకానికి సంబంధించిన ఇంటర్వ్యూలు అమరావతిలో నాలుగవ రోజుకు చేరుకున్నాయి. మహిళాభివృద్ధి – శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఈ ఇంటర్వ్యూ ప్రక్రియ క్రమబద్ధంగా కొనసాగుతోంది.ఈ ఎంపిక ప్రక్రియను మహిళాభి వృద్ధి – శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్వయంగా పర్యవేక్షిస్తూ, నియామకాలు పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని అధికారులకు సూచనలు ఇస్తున్నారు.ఇంటర్వ్యూ కమిటీలో హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వి.ఎస్.బి.జి. పార్థసారథి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సభ్యులుగా పాల్గొని అభ్యర్థుల తో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. నాలుగో రోజు ఇంటర్వ్యూల్లో తంగిరాల సౌమ్య చురుకుగా పాల్గొని, అభ్యర్థుల అనుభవం, బాలల హక్కుల పరిరక్షణపైఅవగాహన, పరిపాలనా సామర్థ్యాన్ని పరిశీలించారు.బాలల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నిబద్ధతతో పని చేయగల అర్హులైన వ్యక్తు లను ఎంపిక చేయడమేలక్ష్యంగా ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కోలాహలంగా కోలా సోమశేఖర్ జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**

మండల కేంద్రమైన చౌడేపల్లి లో పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కోలా సోమశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు .మంచికి మారుపేరుగా నిలిచిన సోమశేఖర్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అనేక వాహనాలతో కోలా సోమశేఖర్ నివాసం రొంపిచర్లకు వెళ్లి అక్కడ భారీగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిన్న రాయల్,గందోడి చరణ్ రాయల్, మనేరీ హేమంత్ కుమార్ ,శ్రీకాంత్, పుంగనూరు నాయకులు పగడాల రమణ, నరేష్, శేషాద్రి ,అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజలకు అవగాహన - ఓర్వకల్ ఎంపీడీవో పాల్గొన్నారు




**ఓర్వకల్లు ప్రతినిధి, డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**శనివారం రోజు స్వర్ణంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు గ్రామపంచాయతీ నందు స్కూల్ పిల్లలతో మానవహారం చేయడం జరిగింది, ప్లాస్టిక్ కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది, ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు వాడాలని ఎస్ హెచ్ జి మెంబర్స్ తో కాంటాక్ట్ అయి ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించి వాటి స్థానంలో వాళ్లు తయారు చేసేటువంటి జ్యూట్ బ్యాగులను పెట్టి తద్వారా ప్లాస్టిక్ నిషేధించడానికి వీలవుతుందని అవేర్నెస్ చేయడం జరిగినది, అలాగే వర్మి కంపోస్ట్ ఎరువును వాడడం వలన జరిగే లాభాల గురించి చర్చించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మరియు స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగినది



# సరైన ఆలోచనతో వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చాలి





## : జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
వ్యర్థాలను సరైన ఆలోచన, కార్యాచరణతో విలువైన వనరులుగా మార్చడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ ద్వారా ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరంగా బహుముఖ ప్రయోజనాలు సాధ్యమవు తాయని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు.డిసెంబర్ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర%-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నందిగామ మునిసిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మొక్కలు నాటిన అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వాములుగా మార్చే ఉద్దేశంతో ప్రతి నెల మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ నెల "పర్యావరణంలో అవకాశాలు %-% సర్క్యులర్ ఎకానమీ" ఇతివృత్తంతో కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు.
చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా వస్తున్న ఫలితాలు సర్క్యులర్ ఎకానమీకి ఉదాహరణలని పేర్కొన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్రకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రకృతి వ్యవసాయం, జల వనరుల సంరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలో 33 శాతం హరిత విస్తీర్ణం లక్ష్యంగా గ్రామాల వారీగా కార్యాచరణ చేపడుతున్నట్లు చెప్పారు. పారిశుధ్యం, హరిత విస్తీర్ణం పెంపు, ప్రజల భాగస్వామ్యం, శుద్ధ ఇంధన వినియోగం, శుభ్రమైన రహదారుల ద్వారా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల సాధనకు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను సత్కరించగా, ప్లాస్టిక్ వినియోగంపై చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మునిసిపల్ కమిషనర్ లోవరాజు, మెప్మా పీడీ మురళి, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## 140 కోట్ల ప్రజలకు మహాత్ముడైన గాంధీ పేరు పై ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని వికసిత్ భారత్ గ్రామీణ రోజ్ గార్ అజివిక మిషన్

# పేరుగా మార్చడం దుర్మార్గమైన చర్య






**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్ లు అన్నారు
శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరు మార్పు విరమించుకోవాలని ఓర్వకల్ తాసిల్దార్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్ లు పాల్గొని మాట్లాడుతూ నూట నలభై కోట్ల ప్రజలు ఆరాధిస్తున్న స్వాతంత్ర సమరయోధుడు గాంధీ మహాత్ముడిపై ఉన్న ఉపాధి చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా మార్చి గాంధీ మహాత్మున్ని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అనేక సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు పోరాడి 2005 లో వామపక్షాల బలంతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని అనేక రూపాలలో నీరుగార్చి ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడం కోసం కుట్ర పన్నుతున్నారని విమర్శించారు ఇంతవరకు 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుండగా ఇప్పుడు 40 శాతం నిధులు రాష్ట్రాలు భరించాలని అనడం విడ్డూరంగా ఉందని ఇక్కడున్న అధికార ప్రతిపక్ష పార్టీలు బిజెపి తానా అంటే తందానా అంటూ వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు ఇప్పటికైనా చట్ట మార్పును రద్దుచేసి 100 శాతం నిధులు కేంద్రమే భరించాలని 200 రోజులు పనులు 600 కూలి పెంచి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి బిజెపి ప్రభుత్వం గురికాక తప్పదని అన్నారు అనంతరం ఆరే కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు టి మల్లేష్ నాగరాజు డివైఎఫ్ఐ మండల నాయకులు మహేష్ ప్రజా సంఘాల కార్యకర్తలు సలాం భాష హరి ఎల్లయ్య బొజ్జన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకంలో నూతన చట్టాన్ని రద్దు చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు డిమాండ్ -లక్షలాది ఎకరాల పేదల భూములు అభివృద్ధి**





**అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి, ఆ స్థానంలో వీకేజీ రాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలనీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో శనివారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జీవో (ప్రతులను) కాఫీ లను తగులబెట్టారు.

**నూతన చట్టం వల్ల 20 కోట్ల గ్రామీణ పేదలకు నష్టం**

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య మాట్లాడుతూ .... 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని సూచించారు. అందులో భాగంగా 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందన్నారు. లక్షలాది ఎకరాల పేదల భూమి అభివృద్ధిజరిగిందని, కరోనా సమయంలో దేశమంతా చిన్నాభిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసేందుకు పతకరచన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలి**

ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ, 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40 శాతం నిధులు ఖర్చు పెట్టాలని పేర్కొన్నారు. అయితే 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని స్పష్టం చేశారు. కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధిగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్వి నాయుడు, ఆటో శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, శ్రీనివాసులరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వెంకటేశులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్చడం దుర్మార్గం

## - పాములపాడులో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేసిన ప్రజాసంఘాలు

**పాములపాడు డిసెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-** మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ రామ్ జి పేరు పెట్టడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం పార్టీ, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. మండల కేంద్రమైన పాములపాడులోని, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని మేకల.రాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు 18 లక్షల జాబ్ కార్డులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలకు ఉపాధి పని దినాలు పెంచాలన్నారు. మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో ఉపాధి కూలీలకు కనీసం 20 శాతం కూడా



అందడం లేదన్నారు. పేరు మార్చినంత మాత్రాన ఉపాధి కూలీలకు ఏం ప్రయోజనం చేకూరుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మార్చిన పేరు తిరిగి అలాగనే కొనసాగించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న, నాయకులు టి.వెంకటేశ్వరరావు ఎస్.బాలయ్య, ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి, మండల కో ఆప్షన్ మెంబర్- ఎస్.ముర్తుజాఅలి, బీసీ సంఘం నాయకుడు జి.సాయికృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, సిఐటియు హమాలి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ హై స్కూల్ ను పరిశీలించిన నోడల్ అధికారులు



**గుత్తి డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి పట్టణ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యం.యస్ హైస్కూలు కు నోడల్ ఆఫీసర్ గా నియమించిన సందర్భంగా స్కూల్ యందు 10వ తరగతి - 2025-26 కు సంబంధించిన విద్యార్థుల విద్యను మెరుగుదల చేయుటకు మరియు ప్రత్యేక పరిశీలన లో భాగంగా లీప్ - 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని నేను ఎంఎస్ స్కూల్, హాజరయ్యాను మరియు పాఠశాల నిర్వహణ మరియు విద్యార్థులతో 10వ తరగతి పరీక్షల అవగాహన మరియు సంసిద్ధతతో విద్యార్థులు 100 రోజుల విద్యా సంవత్సరంలో 100% అటెండెన్సుతో ఉపాధ్యాయుల ద్వారా మెరుగైన విద్య, సూచనలు, సలహాలు, అభ్యాసం తో మంచి మార్కులు సాధించి స్కూల్ కు, నోడల్ ఆఫీసర్ గా నాకు, మునిసిపాలిటికి మంచి పేరు తీసుకురాలని విద్యార్థులకు మోటివేషన్ చేశామని మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ , పి.ఈ.టి పుష్పరాజ్ , డి.పి.ఓ నరేష్, ఉపాధ్యాయ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది.

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**

ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిని మోనా అన్నారు. పల్స్ పోలియో విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక బస్టాండ్ లో ర్యాలీ నిర్వహించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరిని పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని కోరారు.అనంతరం బస్టాండ్ లో ర్యాలీ అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలకు బీరువా వితరణ



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**

మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల ఉన్నత పాఠశాలకు దాత బీరువాను విరాళంగా అందించాడు మండలంలోని కాకతి పంచాయతీ కరణం వారి పల్లికి చెందిన రాజేంద్ర కుమారుడు దివిక్ పుట్టినరోజును పురస్కరించుకొని పాఠశాలకు బీరువాను విరాళంగా అందించినట్లు ఆయన తెలిపాడు. జన్మదినం సందర్భంగా పాఠశాలకు బీరువా ను విరాళంగా ఇవ్వడం పట్ల ఎంఈఓ లు కేశవరెడ్డి, తిరుమల ప్రధానోపాధ్యాయురాలు పద్మజలు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు స్థానికులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ-అపోలో లోగో మరియు వెబ్సైట్ లాంచ్





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామలో కాకతీయ స్కూల్ వారు 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా శనివారం స్కూల్ యొక్క లోగో మరియు స్కూల్ యొక్క అల్యూమిని వెబ్సైట్ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ యొక్క డ్యాన్సులతోనూ అందరిని ఆనందపరిచారు స్కూల్ యాజమాన్యం పిల్లల్లో మంచి కళా ప్రతిభను కనబరిచింది.ఈ కార్యక్రమం లో ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్, మేనేజింగ్ డైరెక్టర్లు కాపా కార్తిక్, స్ఫూర్తి ,కాపా భారతి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఫాతిమా స్కూల్ వార్షికోత్సవ మరియు క్రిస్మస్ వేడుకలు










**చిప్పగిరి, డిసెంబర్, 20, ( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి ఫాతిమా స్కూల్ నందు శనివారం ప్రిన్సిపల్ లూసి, కరస్పాండెంట్ రోస్ లిన్,ఆధ్వర్యంలో వార్షికోత్సవ మరియు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి పాల్గొన్నారు, వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి ఇటువంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని , విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా క్రమశిక్షణ, విలువలు, సంస్కారం, మానవత్వానికి పెంపొందించేలా ఉండాలని , ఫాతిమా కాన్వెంట్ వంటి విద్యాసంస్థలు విద్యార్థులు మంచి పౌరులు తీర్చి దిద్దడంలో కీలకపాత్ర పోషిస్తాయని ప్రశంసించారు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వారి ప్రతిభకు అద్దం పట్టాయని చిన్న వయసులోనే వేదికపై ఆత్మవిశ్వాసంతో ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు, క్రిస్మస్ పండుగ శాంతి, త్యాగం, సేవ, అనే విలువలను గుర్తు చేస్తుందని, విద్యార్థులు ఈ విలువలను తమ జీవితాల్లో ఆచరించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు, తల్లిదండ్రులు పిల్లలకు చదువుతోపాటు మంచి సంస్కారాలు నేర్పాలని ఉపాధ్యాయులు తమ సేవల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, టిడిపి నాయకులు రెహమాన్, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, కేడీసీసీ ఛైర్మన్ కొండ రామాంజనేయులు, మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు, సాగునీటి అధ్యక్షుడు నగరడోన కిష్టప్ప, చిప్పగిరి మాజీ ఎంపీటీసీ వైకుంఠ వెంకటేశ్వర్లు, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవిందరాజులు, రామదుర్గం సీనియర్ టిడిపి నాయకుడు తిమ్మయ్య, యువ నాయకుడు సోమశేఖర్ నాయుడు, శస్త్ర కాలేజ్ కరెస్పాండెంట్ చంద్ర, బెల్డోన టిడిపి నాయకుడు సీనా, బెల్డోన సర్పంచ్ భర్త గోవిందు, ఏరూరు టిడిపి జె.లక్ష్మీ ప్రసన్న, దేగులహాల్ సర్పంచ్ నీలకంఠ, చిప్పగిరి జనార్ధన స్వామి, బోగేస్ స్వామి, ఫాతిమా స్కూల్ ఫిజిక్స్ లెక్చరర్ నాగరాజు, నరేష్, శేషు నాయుడు, జ్యోతి, లక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో శనివారం హిందూ సమ్మేళనం కార్యక్రమం మెయిన్ రోడ్డు లక్ష్మీ ప్రసన్న థియేటర్ నుండి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు బైకు మరియు కోలాటం ర్యాలీతో అంగరంగ వైభవంగా జరిగింది ర్యాలీలో ముఖ్యఅతిథి కమలానందభారతీ స్వామీ పాల్గొన్నారు. ర్యాలీతో ఊరేగింపుగా మార్కెట్ యార్డు సభాస్థలి వద్దకు చేరుకున్నారు సభా ప్రాంగణం శ్రీ రామ నమంతో మార్మోగిపోయింది జై హిందూ నినాదంతో సభాస్థలి దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పెర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు. ముఖ్య వక్త పాకాల త్రినాధ్, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నందిగామ అడపా స్వామి, తొర్లికొండ సీతారామయ్య, కొమరగిరి వాచస్పతి, పులిపాటి లక్ష్మణరావు మరియు హిందువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కాకతీయ విద్యాసంస్థల లోగో ఆవిష్కరణ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిసెంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

కాకతీయ అపోలో విద్యాసంస్థల 40వ వార్షికోత్సవ కార్యక్రమం నందిగామ పట్టణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల నూతన లోగోను ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే డా. మొండితోక జగన్మోహనరావు ఆవిష్కరించారు.



# ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి**

**-రాయికల్ మండల సర్పంచులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**

గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులను రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు వచ్చినవి ప్రజలకు అందే విధంగా చూడాలని మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా చూడాలని సర్పంచ్లకు హితావు పలికారు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన అందరికీ పథకాలు అందేలా చూడాలన్నారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గోపి మాధవి,మాజీ సర్పంచ్ లు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ముల రాధ ఆదిరెడ్డి,చింతలపెల్లి గంగారెడ్డి,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,బత్తిని భూమయ్య, మంద రమేష్, జకిలేటిహరీష్,ఏనుగంటి రవి,బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు దేవాలయ వసతికి 96 గదులకు 35 కోట్ల 19లక్షల నిదులు టి టి డి మంజూరు

**-ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడి**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కొండగట్టు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అంజనేయ స్వామి దేవాలయంలో దీక్షలు విరమన చేయడానికి భక్తుల కోరికపై జనసేన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టిటీడీ దేవస్థానం 35 కోట్ల 19 లక్షలు మంజూ చేసినట్టు పవన్ కళ్యాణ్ తెలిపారు నాకు అపారమైన నమ్మకమాయినా కొండగట్టు అంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి కొరకై వసతి గృహాన్ని మంజూరు చేసినందుకు జగిత్యాల జిల్లా ప్రజలు తిరుమల తిరుపతి దేవస్థానం ను అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు

# గ్రామం అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా.

**-గ్రామపంచాయతీ అభివృద్ధి కై తోడ్పడుతా.**

**-నాదులాపూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అనిత రమేష్ .**



**అందోల్ డిసెంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్)**

అందోల్ మండలం నాదులాపూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అనిత రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యం మా మీద పెట్టుకున్ననమ్మకంతో తూచా తప్పకుండా అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు అదే కాకుండా గ్రామ ప్రజలు ఏ సమస్యలతో నైతే ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి వస్తే మాకు తోచిన సహాయసహకారాలు అందిస్తూ ఎన్ని ఇబ్బందులు వచ్చిన వెనకడుగు వేయకుండా ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం పరుచుకుంటూ అభివృద్ధి పథంలో మా శక్తి వంచన లేకుండా నెంబర్ వన్ గ్రామ పంచాయతీగా గ్రామపంచాయతీకి మంచి పేరు వచ్చేలా గ్రామ ప్రజలకు చర్చిస్తూ యువత సలహాలు తీసుకుంటూ పెద్దమనుషుల ఆలోచనలతో పని విధానంలో ఏ లాంటి పొరపాట్లు చేయకుండా ఎవరని ఇబ్బంది పెట్టకుండా గ్రామ ప్రజలందరిని చిన్న పెద్ద వయసుతో సంబంధం లేకుండా అందర్నీ కలుపుకు పోయే విధంగా కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి పరచుకుంటామని ఆయన అన్నారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ చిక్కం రాజారత్నమయ్య అధికారులు పని ఒత్తిడి భారంతో చనిపోయాడు

**జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య**



**ఎమ్మిగనూరు, డిసెంబర్, 20,(రిపబ్లిక్ న్యూస్):** జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఉప కార్యాలయం నందు నేడు మంత్రాలయం మండలం,వగరూరు గ్రామానికి చెందిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధికార ప్రతినిధి చిక్కం లాజర్ మాదిగ ఆధ్వర్యంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగను కలవడం జరిగింది. లికర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టౌన్ ఇంద్రనగర్ సచివాలయం నందు వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వగరూరు గ్రామానికి చెందిన చిక్కం రాజరత్నమయ్య గత నెల 04 వ తేదీన ఆన్ డ్యూటీ చేస్తూ మరణించారని కుటుంబ సభ్యులు లక్ష్మయ్య ఆదాము అగ్రిపు మోజెస్ లు కలిసి జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగకు అధికారులు పని ఒత్తిడి భారంతోనే రాత్రి పగలు పనిచేసి సరైన సమయానికి తిండి తినక నిద్రపోక మరణించారని తెలపడం జరిగింది. ఈ సంఘటనపై పూర్తి వివరాలు కనుక్కొని రాజరత్నమయ్య కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం తెప్పించడానికి నా వంతుగా కృషిచేసి అండగా ఉంటానని మాట్లాడి,రాబోయే రోజుల్లోన జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘాన్ని నమ్ముకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఉద్యోగులకు అండదండగా ఉంటూ వారి సమస్యల పట్ల పోరాటం చేయడానికి ముందుంటామని జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ వగరూరు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాకుర్ గ్రామ అభివృద్ధిలో నా వంతు పాత్ర

**కీలకంగా ఉండేలా చూస్తా : 8వార్డ్ నెంబర్ బేగరి ధనరాజ్**





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్)**

డాకూర్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ 8వ వార్డ్ అభ్యర్థిగా గెలుపొందిన బేగరి ధనరాజ్ నా పై ఎంతో నమ్మకంతో నా వార్డ్ ప్రజలు గెలిపించిన వారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను అదేవిధంగా వారికి ఏ సమస్య వచ్చిన ముందు నిలబడి సమస్య పరిష్కారం చేసేంతవరకు ముందు ఉంటానని వార్డును అనేక రకాలుగా నా వార్డులో మంచినీటి సమస్య నుంచి వీధి దీపాలు డ్రైనేజీ సమస్య ప్రజలు ఆఫీసులచుట్టూ తిరగకుండా దగ్గరుండి వాళ్ల పనులను నా బుజాలపై ఎత్తుకొని చేపిస్తాను అదే కాకుండా చదువు విషయంలో డ్రాప్ అవుట్ విద్యార్థులు ఎవరైనా ఉంటే వారు చదువుకునే విధంగా ముందుకు తీసుకుపోతా ఇవే కావు నాకు తెలవని సమస్యలని నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందిస్తూ పరిష్కారం చేయడం కోసం నా వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహకరిస్తానని నాపైఉంచిన నమ్మకాన్ని యధావిధిగా నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి కూడా నా వంతుగా కృషి చేస్తానని బేగరి ధనరాజ్ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , బిఆర్ఎస్ సర్పంచ్ ప్రభు గారి వసంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మంజు జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్టాఫ్ నర్సులు ఇచ్చే వినతులపై డి ఎం హెచ్ ఓ ఆగ్రహం

**అసహనంతో వినతులను స్వీకరించిన డిఎంహెచ్ఓ అరుస్తూ అవమానకరంగా వ్యవహరించడమే ఆమె లక్ష్యం**

**తమ గోడును విన్నవించుకుంటున్న స్టాఫ్ నర్స్ లపై తిట్ల దండకం - ఇది జిల్లా వైద్యాధికారి నిర్లక్ష్య నిర్వాకం**

**జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి : స్టాఫ్ నర్స్ విజ్ఞప్తి -న్యాయం చేసి ఆదుకోవాలి కలెక్టర్ కోరిన స్టాఫ్ నర్స్ లు**





ANDHRA PRADESH
CONTRACT STAFF NURSE'S
ANANTHAPURAM DIST STRUGGLE COMMITTEE

M. SANTHA KUMARI
(DIST SECRETARY)
PH : 6300670527

G. PRASHANTHI
(DIST PRESIDENT)
PH: 7386983526

**అనంతపురం డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**

తమ సమస్యలను విన్నవించుకోవడానికి జిల్లా వైద్యాధికారి ఛాంబర్ కు స్టాఫ్ నర్స్ లు సాయంత్రం 6 గంటల పైన వెళితే జిల్లా వైద్యాధికారి ఇష్టం వచ్చినట్లు గట్టిగా అరుస్తూ తిట్ల దండకం కురిపించింది. అయోమయంలో భయభ్రాంతులకు గురైన స్టాఫ్ నర్స్ లు తమ గోడును ఎవరికి చెప్పుకోలేక దీన పరిస్థితిలో ఉండిపోయారు. వైద్యురాళ్ళు తమ గోడును చెప్పుకోవడానికి ఒక ఉన్నతాధికారి దగ్గరికి వస్తే ఇలా తిట్ల దండకం ఏంటని విస్తు పోయారు. స్టాఫ్ నర్సు ఒకరికొకరు మొహాలను చూసుకొని సందిగ్ధంలో పడిపోయారు. సాటి ఉద్యోగస్తులకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ వాపోయారు. ఈ తిట్ల దండకాన్ని విన్న స్టాఫ్ నర్స్ లు అవమానంగా భావించారు. వైద్యరంగం అంటే కొందరు సున్నిత మనసున్న వైద్యురాళ్ళు ఉంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లేదో అర్థం కాని పరిస్థితి. సమస్యలను విన్నవించుకోవడానికి వచ్చిన వారిపై ఇష్టం వచ్చినట్లు అరవడం, ఎలా పడితే అలా తిట్టడం, అవమానించడం సాటి ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలను ఎందుకు వారిపై ప్రయోగం చేస్తున్నారో స్టాఫ్ నర్స్ లకు ఏ ఒక్కరికి అర్థం కావడం లేదు. అలా ఎందుకు అరుస్తుందో, ఎందుకు తిడుతుందో, మమ్మల్ని ఎందుకు అవమానిస్తుందో అని తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ప్రమాదవశాత్తు ఆవేశానికి గురై స్టాఫ్ నర్సులు ఎవరైనా ఆత్మహత్యకు పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారు అనే ప్రశ్న కు సమాధానం లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవలసి ఉంటుంది. నష్టం జరిగిన తర్వాత ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి కాలం సరిపోదు అనే విషయాన్ని జిల్లా వైద్యాధికారి ఎందుకు గమనించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా వైద్యాధికారి శైలి మారాలి. అందులోనూ ఆమె మాట్లాడే భాష మారాలి. ఆమె మారలేదంటే స్టాఫ్ నర్స్ లకు ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఎందుకంటే స్టాఫ్ నర్స్ లు ఎవరైనా మృదుస్వభావులు అయితే ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారి గమనించాల్సి ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకొని జిల్లా వైద్యాధికారి వ్యవహరించాల్సి ఉంది.

**స్టాఫ్ నర్స్ లే డ్యూటీలు చేయాలని ఒత్తిడి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్టాఫ్ నర్స్ లు గత మూడు సంవత్సరాలుగా అనేక సమస్యలతో సతమతమవుతూ తమ విధులను నిర్వర్తిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా స్టాఫ్ నర్స్ లో తమ విధులను 12 గంటలు సేపు నిర్వర్తిస్తున్నప్పటికీ కూడా ఇవేవీ గమనించకుండా డి ఎం హెచ్ ఓ పెడసెవిన పెట్టి, 24 గంటల సేపు పని కల్పించి ఒత్తిడికి గురి చేస్తుందని తమ బాధని ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామని తీవ్రంగా విమర్శించారు. పీహెచ్ సీల్లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి వైద్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యామ్నాయంగా నర్సులను కల్పించకుండా కచ్చితంగా స్టాఫ్ నర్స్ లే డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని మనోవేదన వ్యక్తపరిచారు. ఒకే ఒక్క స్టాఫ్ నర్స్ తోనే పబ్లిక్ హాలిడేస్ లో, ఆదివారాల్లో కూడా పీహెచ్ సీల్లో24 గంటలసేపు పని భారాన్ని మోయలేకపో తున్నామన్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో నాలుగు నుంచి ఏడు గంటల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకోకుండా స్టాఫ్ నర్స్ ఇన్ సెక్యూర్ గాభయంతో పి హెచ్ సి ల్లో పనిచేయాల్సి వస్తుందని మండిపడ్డారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పీహెచ్ సీ ల్లో పనిచేస్తున్నటువంటి వైద్యురాలు శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు.అందులో భాగంగా మహిళా వైద్యురాలు ఉండడం వలన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలిపారు.స్టాఫ్ నర్స్ ల సమస్యలను తీర్చే వారే లేరని, అయితే స్టాఫ్ నర్స్ లో మనుగడ కష్టంగా ఉందని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఈబి దేవీ దగ్గర స్టాఫ్ నర్స్ లు వాపోయారు.

అయితే విధులు నిర్వహించే సమయంలో ఏ విధంగా రిప్రెజెంటేషన్ నాకు అందజేస్తారని స్టాఫ్ నర్స్ లపై ఈబీదేవి కోపోద్రేకంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం.సమస్యల పరిష్కారం కోసం వచ్చినటువంటి స్టాఫ్ నర్స్ లను విధినిర్వహణలో వచ్చారు కాబట్టి మీ మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నడం ఎంతవరకు సమంజసం. లేబర్ యాక్ట్ లోని కార్మికుల చట్టం ప్రకారం ప్రతి కార్మికునికి ఉద్యోగ నిర్వహణలో తనకు ఎదురవుతున్న, ప్రతి సమస్య మీద సంబంధిత అధికారికి తెలియజేయడానికి ఎటువంటి సందర్భంలో అయినా వెసులుబాటు కలదన్నారు. మరి అలాంటిది జిల్లా వైద్యాధికారికి తెలియదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. జిల్లా వైద్యాధికారిణి గా ఏమి చేసినా చెల్లుతుందనే ఆలోచనతోనే డాక్టర్ ఈ బి దేవి తమకి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నేను చెప్పిందే చట్టం అన్నట్లు స్టాఫ్ నర్స్ లను ఇష్టం వచ్చినట్లు తిడుతూ అసహనం వ్యక్తం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, డి ఎం హెచ్ ఓ వ్యవహార శైలిపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వైద్యాధికారిపై పూర్తి ఆధారాలతో మరో కథనం మీ ముందుకు....

## శ్రీశైలంలో అన్యమతం అపచారం

**రీల్స్ చేసినా కఠిన చర్యలు తప్పవు**

**హెచ్చరికలు జారీ చేసిన దేవస్థానం ఇవో**

**శ్రీశైలం,డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయంలో అన్యమత ప్రార్థనలు, బోధనలు, రీల్స్ చేయడంపై దేవస్థానం కఠిన ఆంక్షలు విధించింది. దేవాలయంలో ఇలాంటివి చేయడం నేరమని.. చట్టరీత్యా చర్యలు తప్పవి దేవస్థానం ఈవో శ్రీనివాస్ రావు హెచ్చరించారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రార్థనలు చేయటం, ప్రచారాలు నిర్వహించటం నిషేధమని తెలిపారు. అన్యమత బోధనలకు సంబంధించిన కరపత్రాలను, పుస్తకాలను పంచటం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించటం చట్టరీత్యా నేరమని అన్నారు.శ్రీశైలం దేవస్థాన అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వీడియోలు తీయడం, డ్రోన్లు ఎగురవేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత రీల్స్‌ను ప్రచారం చేయడం కూడా నిషేధమని స్పష్టం చేశారు. క్షేత్ర పరిధిలో ధూమపానం, మద్యపానం సేవించటం, జూదం ఆడటం, మాంసాహారాలు సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం కూడా చట్ట రీత్యా నేరమే అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ నిబంధనలను ఉల్లంఘించి, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీశైలం ఆలయానికి వచ్చే భక్తులు ఈ నిబంధనలను పాటించి దేవస్థానం వారికి సహకరించాలని ఈవో శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ యువతి శ్రీశైలం దేవాలయం ప్రాంగణంలో రీల్స్ చేయడం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఆలయ నిబంధనలు ఉల్లంఘించారని, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా రీల్స్ చేశారంటూ నెటిజన్లు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందించిన యువతి.. తాను సాంప్రదాయం గానే చీర కట్టుకుని రీల్స్ చేశానని, శ్రీశైలం ఆలయంలో రీల్స్ చేయలేదని చెప్పుకొచ్చింది. తప్పైతే క్షమించండి అంటూ యువతి వీడియోను డిలీట్ చేసింది.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

**జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రేవతి**

**అభినందించిన ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ**



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక మోడల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వై.రేవతి సైన్స్ ఫెయిర్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ తెలిపారు. రెండు రోజుల క్రితం నంద్యాల పట్టణంలోని ఎస్పిజి హై స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో బండి ఆత్మకూరు మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 300 ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. వీటిలో ఏడు ప్రాజెక్టులు ప్రథమ స్థానానికి ఎంపిక అయ్యాయని తెలిపారు. అయితే బండి ఆత్మకూరు ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన వై.రేవతి చేపట్టిన కన్జర్వేషన్ వాటర్ ప్లాంట్, నీటి సంరక్షణ మరియు నిర్వహణ అనే ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక మోడల్ స్కూల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రేవతిని ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ అభినందించారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషించదగ్గ విషయం అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రేవతి అత్యుత్తమ ప్రతిభ కనబరిచే విధంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు డాక్టర్ ఎం.హాజీ భాషను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బట్టలు ఉతికేందుకు వెళ్లి మృత్యు ఒడికి



మృతి చెందిన బండి భాగ్యమ్మ

**బండి ఆత్మకూరు, డిసెంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్):-**

ఒక వృద్ధురాలు బట్టలు ఉతికేందుకు వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ఘటన బండి ఆత్మకూరు మండలంలోని ఈర్నపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బండి భాగ్యమ్మ 73 గ్రామ శివారులోని కేసీ కెనాల్ వద్దకు శనివారం ఉదయం బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో పడి ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. బట్టలు ఉతికే క్రమంలో ఆమె ప్రమాదవశాత్తు నీళ్లలో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి తమ సిబ్బందిని పంపించడం జరిగిందన్నారు. అప్పటికే మృతి చెందిన భాగ్యమ్మ మృతదేహాన్ని కేసీ కెనాల్ నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా మృతురాలి కూతురు జయ లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

# ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి :ఏ ఓ



**మహానంది, డిసెంబర్20, (రిపబ్లిక్ న్యూస్).** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి కోరారు.

శనివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ నేలలో సూక్ష్మ పోషకాల శాతం తక్కువగా ఉందని, రైతులు సేంద్రీయ,పచ్చి రొట్టె ఎరువులు వాడుట ద్వారా నేలలో సూక్ష్మ దాతు లోపాలను నివారించుకోవచ్చు అన్నారు. చౌడు ఎక్కువగా ఉన్న నేలలను జిప్సం, పచ్చి రొట్టె ఎరువులు నిరంతరాయంగా వాడుట ద్వారా బాగు చేసుకోవచ్చని తెలిపారు. మట్టి పరీక్ష ద్వారా నేలలో స్థూల, సూక్ష్మ పోషకాలు శాతాన్ని తెలుసుకోవచ్చు నని , తద్వారా భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడటం ద్వారా వ్యవసాయంలో ఖర్చు తగ్గించుకోవడంతో పాటు నేల, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించుకోవచ్చు అన్నారు. వరి పంటలో సమగ్ర సస్యరక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతులను ఆచరించుట ద్వారా ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,పశువైద్యాధికారి డాక్టర్ శివానంద్, గ్రామ ఉద్యాన అధికారి విశ్వద, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం

**తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి**



**బండి ఆత్మకూరు, డిసెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):-** ముఖ్యంగా విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ వివరాలు నవీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి 24 వరకు బండి ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శనివారం మండలంలోని భోజనం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధార్ అప్డేట్ కానీ విద్యార్థుల వివరాలు సచివాలయ సిబ్బంది ప్రధానోపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం అందించారు. దీంతో భోజనం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ బాషా దగ్గరుండి ఆధార్ అప్డేట్ కానీ విద్యార్థుల వేలిముద్రలు,ఐరీస్ నవీకరణ చేశారు. భోజనం విద్యార్థులతో పాటు పరమటూరు విద్యార్థులు ఆధార్ నమోదు చేయించుకున్నారు. కాగా ఆధార్ కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి తనిఖీ చేసి విద్యార్థులు ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట పంచాయితీ సెక్రెటరీ చంద్ర నాయక్ ఉన్నారు. అప్పటికే డిజిటల్ అసిస్టెంట్ బాలరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ వాసు,సుకుమార్ లు ఉదయం నుంచి సాయంత్రం ఆపరేటర్ విశ్వనాథ్ రెడ్డితో ఉండి విద్యార్థుల ఆధార్ నవీకరణ చేశారు.

# ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు

**క్రీస్తు విలువలను ముందుకు తీసుకుపోవాలి**

**ఘనంగా “క్రిస్మస్ హై-టీ “ కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు అని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్-2025 హైటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ...సుమారు రెండువేల ఏళ్ల క్రితం రోమ్ సామ్రాజ్యంలో జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమందికి ఆరాధ్యుడు, దయామయుడు, కరుణామయుడుగా క్రైస్తవులతో ఆరాధనలు అందుకుంటున్నారన్నారు. క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు డిసెంబర్ 24, 25వ తేదీలలో అత్యంత ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వం క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం తరఫున సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. క్రీస్తు విలువలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని క్రిస్మస్ అంటే శాంతికి చిహ్నం రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, సుఖ సంతోషాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ.... కరుణ, దయ, దాతృత్వం కలిగిన ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి దారి చూపుతాయన్నారు. యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును ప్రజలంతా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

క్రిస్మస్ హైటీ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, కేక్ కట్ చేసి క్యాండిల్ వెలిగించి క్రైస్తవ సోదరులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ, పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఈనెల 23న మెగా జాబ్ మేళా నిర్వహణ

**21 ప్రైవేట్ కంపెనీలతో ఉపాధి అవకాశాలు**

**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నేషనల్ డిగ్రీ కళాశాల, నంద్యాలలో ఈనెల 23వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో ఎన్ఐఐటి-యాక్సిస్ బ్యాంక్, స్టార్ టెక్, బ్లూ స్టార్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఎం-టార్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ (మణిపాల్), ఆర్బిఎల్-ఎన్ఐఐటి, సిఐఐ-ఎంసిసి విజయవాడ, సువిధ స్టాఫింగ్ సర్వీసెస్, క్యాండీ మాక్స్, యూనికో సాఫ్ట్ సొల్యూషన్స్, క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ ప్రైవేట్ లిమిటెడ్, పుష్కల ఆగ్రోటెక్, టీవీఎస్ టిఎస్, టాటా ఎలక్ట్రానిక్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, హెటిరో ల్యాబ్స్, మెడ్‌ప్లస్, హుండాయ్ గ్లోవిస్, నంది గ్రూప్స్, జి.ఆర్. ఇంటర్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర 21 ప్రైవేట్ కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు పాల్గొనవచ్చని, 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రెస్యూమ్ మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9551400588, 8297812530 నంబర్లను లేదా **http://naipunyam.ap.gov.in** వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి

**కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం -జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్**





**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ...ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకర జీవనానికి, సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగించి మొక్కల సంరక్షణ, పరిసర పరిశుభ్రత వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్, అధికారులు, సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# హెల్మెట్ ధరింపుపై బైకు అవగాహన ర్యాలీ

**ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్**





**అనంతపురం క్రైమ్, డిసెంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి లో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధరింపుపై బైకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. శనివారం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ర్యాలీ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. రైతులు తమ పొలాల్లోకి వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మీరు కరెక్ట్ గా ఉన్నా ఎదుటి వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురి చేసే అవకాశముంటుందన్నారు. చిన్న ద్విచక్ర వాహనాలైనా హెల్మెట్ పెట్టుకోవడం సురక్షితమన్నారు. ఈ అవగాహన ర్యాలీలలో సీఐ శ్రీనివాసులు, యాడికికి ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటా

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**



ఇటీవల మూడు విడతలుగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమర పోరులో ఆందోల్ మండలం కోడేకల్ కాంగ్రెస్ అభ్యర్థిగా కలాలి లక్ష్మీ రాజేశ్వర్ గౌడ్ బరిలో నిలిచారు. నామినేషన్ వేసిన నాటి నుండి చివరి ఘట్టం కౌంటింగ్ వరకు ప్రచారంతో పాటు.. అంతా ప్రశాంతంగా హెూరాహెూర కొనసాగింది. కౌంటింగ్ ఫలితాల్లో కొడేకల్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కలాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ ప్రత్యర్థి అభ్యర్థులపై ఘనవిజయం సాధించారు. సందర్భంగా సర్పంచ్ కళాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రేమతో నన్ను ఆదరించి... మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి...ఓటు వేసి గెలిపించిన కొడేకల్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన గ్రామ పెద్దలకు, యువజన నాయకులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్న అన్నారు.కొడేకల్ గ్రామ అభివృద్ధి తో పాటు,ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని ఆమె తెలియజేశారు.

# VB-GRAM G బిల్లు ను వెంటనే ఉపసంహరించుకోవాలి

### ఎన్ఆర్ఇజిఎస్ పేరు మార్చడం అంటే పేదల పొట్ట కొట్టడమే

### సిపిఎం ఆందోల్ డిజిటల్ కార్యదర్శి డి విద్యాసాగర్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**

2025 వామపక్షాల పోరాటంతో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఈ పథకానికి కొర్రి లు పెడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలు మోసం చేస్తుందని తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ అన్నారు ఈ సందర్భంగా జోగిపేట హనుమాన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి రక్షణ కల్పించి పేద ప్రజల ఆదుకోవలసిన కేంద్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం పేదల నోటికాడు ముద్ద లాక్కోవడమేనని అన్నారు గతంలో పనికి అప్లై చేసుకున్న 15 రోజులకు పని కల్పించే విధంగా పని లేనిచో నిరుద్యోగ భృతి చెల్లించే విధంగా చట్టం ఉందని ఈ చట్టానికి తూర్పు పొడుస్తూ కాలువలు చెరువులు మరమ్మత్తుల పేరా జెసిపి ఇతర యంత్రాలను వాడుకోవచ్చని చెప్పడం చాలా దుర్మార్గం అని యంత్రాలు వాడడం అంటే కాంట్రాక్టర్ల జేబులు నింపడమే అని అన్నారు తక్షణమే పేదలకు నష్టపరిచే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని లేనిచో దేశవ్యాప్తంగా పోరాట ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆందోల్ ఏరియా కమిటీ సభ్యులు ప్రభాకర్, శేఖర్ రాజు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మైతాపూర్ గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ లను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతపూర్ గ్రామ సర్పంచ్ గా తలారి నాగమణి రాజేష్ గెలుపొందిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారుసర్పంచ్ తలారి నాగమణి రాజేష్ ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు మరియు వార్డు మెంబర్స్ గ్రామ నాయకులను శాలువలతో సన్మానించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డిఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం నుండి అభివృద్ధి మొదలు కావాలని గ్రామంలో ఏ సమస్య ఉన్న నాకు తెలిపాలని సమస్యను పరిష్కరించాలంటే గ్రామ సర్పంచులు అవసరమని వారు తెలిపితేనే నాయకులు ఆ పనులు చేస్తారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజరెడ్డి గ్రామ నాయకులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

### -జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గారికి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ విజ్ఞప్తి



**రాయికల్ పట్టణం డిసెంబర్20( రిపబ్లిక్ న్యూస్)**

ఉద్యోగ ఉపాధ్యాయ, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించే వెల్ నెస్ హెల్త్ సెంటర్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ కు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు జనరల్ సర్జరీ కార్డియాలజీ నెఫ్రాలజీ పీడియాట్రిక్స్ న్యూరాలజీ డెర్మటాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.

# ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం చూపించాలి

### మాజీ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత సురేష్ డిమాండ్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారకపోతే రేపు తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరు కావాలి దావ వసంత సురేష్ఈరోజు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు దావ వసంత సురేష్ మాట్లాడుతూ....మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజెంగి నందయ్య పత్రిక విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడిన మాటలు చూసి జనాలు నవ్వుకుంటున్నారుకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన బీసీ బిడ్డ నందన్నకు శుభాకాంక్షలుజగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు బి ఆర్ యస్ పార్టీ లోనే ఉన్నాను అంటున్నారు మీరేమో మా పార్టీ ఎమ్మెల్యే అంటున్నారు స్పీకర్ గారేమో ఆధారాలు లేవు అంటున్నారు జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు అంటూ రాజ్యాంగాన్ని ఖుని చేస్తున్నారు నందన్న జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఉండి జగిత్యాల ఎమ్మెల్యే పార్టీకి రావడన్ని వ్యతిరేకించారుఈ రోజేమో పదవి రాగానే ఈ విధంగా చెప్తున్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి అధికారం లో లేకున్నా పార్టీ కోసం కష్టపడ్డారుకోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్ జిల్లాకు మంజూరు చేసిన మెడికల్ కాలేజ్ 70% పనులు పూర్తయి మిగత 30%పనులు పూర్తి చేయాలనీ విద్యార్థులతో మాట్లాడటానికి వస్తే... జగిత్యాల ఎమ్మెల్యే కోరుట్ల ఎమ్మెల్యే ఉద్దేశించి జగిత్యాల ఎందుకు వచ్చావ్ అనడం హుశీడతానమా నందన్నజగిత్యాల మెడికల్ కాలేజీ జిల్లా ప్రజలందిరిది..జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరడం హుశీడతానమా!!ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్ళు మా పార్టీలోకి ఎందుకు వచ్చావ్ అని వ్యతిరేకస్తున్నారుబి ఆర్ యస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి గెలిపిస్తే పార్టీ మారి... పార్టీకి ద్రోహం చేశారు..ఒరిజినల్ కాంగ్రెస్ ను నియంతకు తాకట్టు పెట్టారు..ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్ళు గొడవ చేస్తున్నారు.. కాంగ్రెస్ నాయకులు స్పందించాలి..పిరాయింపు ఎమ్మెల్యే కు సపోర్ట్ చేసే మీరు జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు గురించి మాట్లాడేదా-?ఒక బహుజన బిడ్డ జడ్పీ చైర్మన్ అయి ప్రభుత్వం ఇచ్చిన కారులో పర్యటన చేస్తే చూసి ఓర్వలేని తనం అక్కసు వెళ్ళగక్కడం హుందా తనమా?హుందాతనం అంటే జిల్లాకు చెందిన ఎమ్మెల్యే జిల్లా కేంద్రానికి వస్తే ఎందుకు వచ్చారని విమర్శించడమా? చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరడం ఉందా తనమా? ఇప్పటికైనా డిసిసి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ప్రజాక్షేత్రంలో, మంత్రి సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అని బహిరంగ ప్రకటన చేసి డిసిసి తక్షణమే జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవానికి తీసుకువెళ్లి కండువా కప్పి సభ్యత్వం ఇచ్చి ఇందిర భావనం నుండి విమర్శలు చేస్తే స్వాగతిస్తామని అన్నారుకేసీఆర్ తన రాజకీయ జీవితం లో తొమ్మిది సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎవరు కూడా అన్నిసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందలేదు. కేసీఆర్ ఎమ్మెల్యే గా 9 సార్లు, ఎంపీ గా 5 సార్లు గెలిపొందారు. తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో కెసిఆర్ రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ స్పీకర్గా, కేంద్ర మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారుకేసీఆర్ రాజకీయ చరిత్ర ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు.సాక్షాత్తు పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడుతుంటే స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలకు భిన్నంగా పిరాయింపులను పాల్పడిన ఎమ్మెల్యే ను విమర్శలు చేస్తే, కాంగ్రెస్ నాయకులు సమర్థించడాన్ని రాజీవ్ గాంధీ ఆశయాలకు తూట్లు పొడిచినట్టే..జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు అంటే రేపు హైద్రాబాద్ తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యకతన జరిగే సమావేశానికి రాగలరా -?మేము మా కార్ లో తీసుకెళ్తాము.. మీ కార్ లో అయినా రాగలరు...పార్టీ మారలేదు అంటే రావాలిశీలం ప్రవీణ్ మాట్లాడుతూజగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎమ్మెల్యే అని జిల్లా మంత్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అనడన్ని విడ్డురంగా ఉంది.సౌమ్యులు, వైద్యవృత్తి, నేత్ర వైద్యులు, సామాజిక సేవ అని టికెట్ ఇచ్చారు.. పార్టీ మారిన అని ఒప్పుకోవాలి.. కేసీఆర్ జిల్లాలు, మెడికల్ కాలేజ్, జిల్లా కార్యాలయం లు ఏర్పాటు చేస్తామని కేసీఆర్ చెప్పారుజిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులను, కోరుట్ల ఎమ్మెల్యే అవమానించాదాన్ని ఖండిస్తున్నాం.. ఈ కార్యక్రమం లో వొళ్లెం మల్లేశం, ఆయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు,అనురాధ , మజాహిర్ రిజ్వాన్,మునుగోటి లక్ష్మణ్ రావు చింతల గంగాధర్, సాగర్ రావు, జూనైద్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

### ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు

### సౌదీ అరేబియా రియాద్ సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ వినతి





**రాయికల్ పట్టణం డిసెంబర్20( రిపబ్లిక్ న్యూస్)**

గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సౌదీ అరేబియాలోని రియాద్ సాటా అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ పేర్కొన్నారు

హైదరాబాద్ ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం మరియు ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు

గల్ఫ్ కార్మికుల సంక్షేమమే సాటా ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు

సౌదీ అరేబియాలోని తెలుగు సమాజ సంక్షేమం కోసం సాటా చేపట్టిన వివిధ సామాజిక సేవా కార్యక్రమాల గురించి డిప్యూటీ సీఎంకు ఆయన వివరించారు

సాటా నిరంతర కృషి మరియు సమాజ సేవకు చేసిన సహకారాన్ని అభినందిస్తూ ఉప ముఖ్యమంత్రి శ్రీనివాస్ మచ్చను అభినందించి సత్కరించారు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజావాణి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సీఎం ప్రజావాణి ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని శ్రీనివాస్ మచ్చ అన్నారు

ఈ కార్యక్రమంలో రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్, ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జి.చిన్నారెడ్డి,ప్రజాభవన్ స్టేట్ నోడల్ అధికారి డి. దివ్య ఐఏఎస్,అంబాసిడర్ డాక్టర్ బి.ఏం.వినోద్ కుమార్ ఐఫ్ఎస్ రిటైర్డ్ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ మంద భీంరెడ్డి,వైస్ ఛైర్మన్, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ,గల్ఫ్ దేశాల నుండి వివిధ ప్రముఖులు పాల్గొన్నారు.

# “బాంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులను ఖండించిన భారతి రక్ష సమితి”

### రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు



**రాయికల్ పట్టణం డిసెంబర్20( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా బాంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ సి ఎస్ రాజు ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ యూనిస్ దిష్టిబొమ్మ దహనము నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు ఏసిఎస్ రాజు చిట్ల గంగాధర్ న్యాయవాది అక్కినపల్లి కాశీనాథ్ మాట్లాడుతూ బాంగ్లాదేశ్ లో హిందువుల మీద జరుగుతున్న దాడులకు పరాకాష్ట దీప్ చంద్ దాస్ అనే హిందూ యువకుడి దారుణ హత్య అని పైశాచికంగా హత్య చేయడమే కాక వేలాదిమంది చూస్తుండగా చెట్టుకు ఉరివేసి కాల్చి చంపడం దారుణమైన చర్య అని ఓటు బ్యాంకు రాజకీయాలతో దేశంలో ఉన్న సెక్యులరిస్టులు కుహనా మేధావులు ఈ దాడులను ఖండించకపోవడం శోచనీయమని ప్రపంచంలో ఎక్కడో జరిగే సంఘటనలను ఖండించే మానవ హక్కుల సంఘాలు కూడా స్పందించకపోవడం దారుణమని హిందూ సంఘాలు హిందువులైన ఈ దాడులను ఖండించాలని అన్నారు బాంగ్లాదేశ్ లో హిందువుల మీద హిందూ దేవాలయాల మీద దాడులు యువతులు మహిళల మీద అత్యాచారాలు జరుగుతున్న అక్కడి ప్రభుత్వము స్పందించకపోవడం దారుణమని ఈ విషయంలో భారత ప్రభుత్వమైన తగు చర్యలు తీసుకుని పాకిస్తాన్ నుంచి ఎలా గైతే బంగ్లాదేశ్ ను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేశారో హిందువులకు కూడా బాంగ్లాదేశ్ విభజించి ఒక ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ కొత్తకొండ బాలన్న ఎడమల వెంకటరెడ్డి నరేందుల శ్రీనివాస్ సిరిపురం గంగారాం మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్ రాపర్తి రవి తునికి అంజన్న కొలుగూరి ప్రసాద్ రావు వేముల దేవరాజం బొందుకూరి శ్రీనివాస్ అనుమల భుజంగం మా దాని రత్నాకర్ బాశెట్టి ప్రభాకర్ గాజుల నాగరాజు కె.ఆర్ కృష్ణ గాధాసు భూమన్న పెండెం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు...



## రాయికల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో
# శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

**-తార్కిక ఆలోచనలు గణిత అధ్యయనం తోనే సాధ్యం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్**





**రాయికల్ పట్టణం డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)** విద్యార్థులలో తార్కిక ఆలోచనలు గణిత అధ్యయనం తోనే సాధ్యమని రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ అన్నారుశ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రమైన రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం గణిత మేళా నిర్వహించారు గణితశాస్త్రంలో సంఖ్యా వ్యవస్థ అంకగణితం, బీజగణితం రేఖాగణితం క్షేత్రమితి తదితర అంశాలపై పరిజ్ఞానం పెంపొదించుకునే విధంగా విద్యార్థులు వివిధ రకాల పరికరాలను తయారు చేసి ప్రదర్శించారుఈ సందర్భంగా పాఠశాలలో గణితం బోధించే ఉపాధ్యాయురాలు గుండెటి తరంగిణి ని ఘనంగా సన్మానించారు రాయికల్ మండలస్థాయి గణితశాస్త్ర ప్రతిభా పరీక్షలో ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పరీక్ష కు ఎంపికైన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ రేహాన్ కు బహుమతి అందించి అభినందించారు అనంతరం విద్యార్థులకు గణితం క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ,పి.రమేష్, యం.డి.రాజమహ్మద్, ఎ.పద్మ , ఏనుగు రజిత,యస్.శోభ.అర్షియాఫర్వీన్ సి ఆర్ పి కె రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## భూపతిపూర్ బొడ్డుపల్లి విజయ్ గ్రూప్ 3 లో ఫైనాన్స్ విభాగంలో ఉద్యోగం

**-బొడ్డుపల్లి విజయ్ ను సన్మానించిన కామని హరీష్**



**రాయికల్ పట్టణం డిసెంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)** ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి ఎంతో ప్రయాసలు పడాల్సి ఉంటుంది ప్రభుత్వ ఉద్యోగం యొక్క విలువ ఆ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న వారికే ఎక్కువ తెలుస్తుంది. దాదాపు ఎక్కువ మంది ఒక ప్రభుత్వ కొలువు ఉంటే దానిలోనే స్థిరమైన జీవితాన్ని ఆస్వాదిస్తారు అని కామని హరీష్ అన్నారు కానీ ఈ యువకుడు మాత్రం పంచాయతీ కార్యదర్శి కొలువు చేస్తూ తనకు తానే పోటీ అనుకోని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ పడిన ప్రతిసారి ప్రయత్నిస్తూ గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగాలకు 1, 2 మార్కుల తేడాతో కోల్పోయిన కూడా ప్రయత్నం ఆపకుండా ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ కొలువులో ఉన్న బొడ్డుపల్లి విజయ్ ఇటీవల జరిగిన గ్రూప్ -3 పరీక్షలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో సీనియర్ అకౌంటెంట్ గా ఉద్యోగం సాధించడంతో విజయ్ ని స్వగృహంలో సాల్వాతో సన్మానించి న కామని హరీష్ ఈ కార్యక్రమంలొ తీగల రాజేందర్ రెడ్డి, కోమటిరెడ్డి కృష్ణా రెడ్డి, విక్రమ్,రాజేష్, రవిష్, పృద్విరాజు, అనిల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచులు ఎవరికి భయపడేది లేదు

**ఇంకా రెండేళ్లే కాంగ్రెస్ పాలన.. మరో మూడేళ్లు మన సర్పంచుల పాలన..**

**ఎన్నికలంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందా..!**

**మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**






**అందోల్ ప్రతినిధి డిసెంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగించింది. ఈపల్లె సమర పోరులో బిఆర్ఎస్ అభ్యర్థులుగా గెలుపొందిన సర్పంచులకు శనివారం ఆందోల్ నియోజకవర్గ కేంద్రమైన జోగుపేట పట్టణ ఆవరణలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ప్రస్తుత, సిద్దిపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరయ్యారు ఆందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచులకు మాజీమంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వారికి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఏడాదిన్నర పాటు సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పిటిసి, కోఆపరేటివ్ ఎన్నికలు పెట్టడంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఘాటు విమర్శించారు.సర్పంచ్ ఎన్నికలు పెట్టడంలో వెనుకంజ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం మూడేళ్లు మాత్రమే ఉంటుంది.. ఆ తర్వాత మళ్లీ మన బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అని మాజీ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. 15వ ఆర్థిక సంఘం 85% ఢిల్లీ నుంచి గల్లికి డైరెక్ట్ గా మీ సర్పంచ్ ఖాతాలో అభివృద్ధి మీ ఖాతాలో నేరుగా జమ కావడం జరుగుతుందన్నారు.మధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు సైతం ఎవరు ఆపలేరు అన్నారు. గ్రామానికి సర్పంచ్ ఎంత పవర్ ఫుల్ అంటే.. దేశంలో ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రి కి చెక్ పవర్ లేదని ఆయన అన్నారు. చెక్ పవర్ కేవలం గ్రామ సర్పంచ్ కి, రాష్ట్రపతికి మాత్రమే ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ గెలిచిన సర్పంచులు అందరూ ధైర్యంగా పని చేయండి అని వారికి ధైర్యాన్ని ఇచ్చారు. సంగారెడ్డి జిల్లాలో గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకేమున్న రెండేళ్లు మాత్రమే అన్నారు. మీరు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ అభినందన సభ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి భూపాల్, మాజీ జెడ్పి చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎస్సారార్ అధ్యాపకునికి ఎ శంకరయ్య కు డాక్టరేట్

**శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్%డ% సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి కరీంనగర్.**



**రాయికల్ పట్టణం డిసెంబర్20, ( రిపబ్లిక్ న్యూస్)**రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల స్వయంప్రతిపత్తి కరీంనగర్లో రసాయన శాస్త్ర విభాగం లో పనిచేస్తున్న సహాయ ఆచార్యులు ఏ శంకరయ్య ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రొపెసర్ పోచంపల్లి జలపతి సూపర్వైజర్ గారి ఆధ్వర్యంలో "సింథసిస్ బయోలాజికల్ ఎవల్యూషన్ అండ్ మాలిక్యులర్ డాకింగ్ స్టడీస్ ఆఫ్ న్యూ బెంజిమెడజోల్ పైపర జైన్, క్రోమెన్ 4 వోన్ ట్రయజోల్ పైపరడిన్ ఆక్సాడయజోల్ కాంజిగేట్ అనలాగ్స్" అనే అంశంపై డిసెంబర్15 న డాక్టరేట్ పట్టాను పొందారు వీరు డాక్టరేట్ పొందడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అదేవిధంగా టిజిసి జిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్ రెడ్డి స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం సత్య ప్రకాష్ , రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ రేళ్ళ సంజీవ్ హర్షం వ్యక్తం చేశారు కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు అధ్యాపక అధ్యాపకేతర బృందం అభినందనలు తెలిపారు.

# గణితమే జీవిత గమనం

**విద్యాశాఖ అధికారి యస్ రాఘవులు**



**రాయికల్ పట్టణం డిసెంబర్20( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విద్యార్థుల్లో చాలామందికి గణితం అంటే ఒక భయం ఉంటుందని దానిని అధిగమిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని రాయికల్ మండల విద్యాశాఖ అధికారి యస్ రాఘవులు అన్నారు.ఈ నెల 22 న శ్రీనివాస్ రామానుజన్ జయంతి ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో శనివారం రాయికల్ మండల స్థాయి గణిత ప్రతిభా పాఠవ పరీక్ష ఆన్ లైన్ ద్వారా నిర్వహించారు.మండల స్థాయిలో మైతాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్ రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి యస్ కె రేహాన్, కొత్తపేట ఉన్నత పాఠశాల విద్యార్థి యస్ కె ఖలీల్ లు వరుసగా మూడు స్థానాలు సాధించి జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు. వారికి బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణితం యొక్క గొప్పతనాన్ని వివరించారు. గణిత సబ్జెక్టులో పూర్తిస్థాయి పట్టు సాధిస్తే అన్ని అంశాలను ముందంజలో ఉండవచ్చని, స్పష్టం చేసారు. పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ప్రణాళిక బద్ధంగా చదివి ముందడుగు వేయాలని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గణిత ఫోరం కన్వీనర్ నరేష్ ,నీలి నాగరాజు, శంకర్,గుండేటి తరంగిణి ఉపాధ్యాయ సంఘం నాయకులు చెరుకు మహేశ్వర శర్మ,గంగరాజం అయిత పద్మ ముక్కెర శేఖర్ ఎద్దండి రమేష్, గణితశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రాయికల్ మండల సర్పంచుల నూతన కార్యవర్గం ఎన్నిక


















**రాయికల్ పట్టణం డిసెంబర్20( రిపబ్లిక్ న్యూస్)** నూతనంగా ఎన్నికైన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. రాయికల్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుల మాలోవత్ ప్రసాద్( ధావన్ పెల్లి) ప్రదానకార్యదర్శిగా తలారి నాగమణి( మైతాపూర్) ఉపాధ్యక్షులుగా వాకిటి గంగారెడ్డి( ధర్మాజీపేట్), సిరిపురం లక్మి గంగాధర్( అయోధ్య), భారతపు రాజేష్( రాజనగర్), కోశాధికారిగా గుమ్మడి సంతోష్( కుమ్మరి పెల్లి), సంయుక్త కార్యదర్శులుగా ఎంబారీ గౌతమి వెంకటేష్( అల్లిపూర్),పరాచ శంకర్( జగన్నాథ్ పూర్), నల్లల స్వామి( ఆలూరు), గౌరవ అధ్యక్షులుగా దిండిగాల గంగు రామస్వామి( వీరాపూర్),ప్రచార కార్యదర్శిగా నాగుల మానస సాయిరాజ్, కార్యావర్గసభ్యులుగా అన్ని గ్రామాల సర్పంచులు ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గుర్రం భావన మహేందర్,ఆకుల అంజగౌడ్,బర్కం జయశ్రీ కృష్ణమూర్తి,కొత్తకొండ రోజా నవీన్, కోటేరాజేందర్,కోడిపెల్లి రాజవ్వ, బనవత్ వనిత రమేష్,లావుడ్య జ్యోతి సంతోష్,కుర్ర మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కొండగట్టు అంజన్న ఆలయ భూమి అటవీశాఖ నిర్ణయాన్ని మార్చుకోవాలని......

## భూ వివాదం పై జగిత్యాల జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్

# బెక్కం జనార్ధన్ నాయకుల నిరవాదిక దీక్ష






**రాయికల్ పట్టణం డిసెంబర్20( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం అటవీ శాఖ చేపట్టిన హద్దులను విరామించుకోవానీ హద్దుల తొలగించి అటవీ శాఖ నిర్ణయాన్ని మార్చుకోవాలని వెంటనే ఆలయ భూముల వివాదం పరిష్కరించాలనీ కొండగట్టు పైన భూములన్ని ఆంజనేయ స్వామికే చెందేలా ప్రభుత్వం జీవో పాస్ చెయ్యాలని జనసేన పార్టీ తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఆలయ ప్రాంగణం లో నిరవదిక దీక్ష చేపట్టిన జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్దన్ జగిత్యాల మండలం రూరల్ అధ్యక్షులు బొల్లి రాము మరియు హిందూ సంఘ ఆర్గనై జేషన్ సభ్యులు

## మెదక్ జిల్లాలో మహిళా శక్తి భవన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.





**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్)** శనివారం పంచాయతీరాజ్ ఈఈ నర్సింలు తో కలిసి జిల్లా కేంద్రంలో నిర్మాణం తుది దశలో ఉన్న మహిళా శక్తి భవనం నిర్మాణ పనులను పరిశీలించి , మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రూ. 5 కోట్ల నిధులతో చేపట్టిన ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు.

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు -అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ



**న్యూయార్క్,డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి–మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.

# అమెరికా సిబ్బందిపై దాడికి ప్రతీకారం

## ఇస్లామిక్ టెర్రరిస్టులపై అమెరికాదాడి



**న్యూయార్క్,డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ స్థావరాలను అమెరికా టార్గెట్ చేసింది. ఆ స్థావరాలపై అమెరికా సైన్యం వైమానిక దాడలు చేసింది. ఇటీవల అమెరికా సిబ్బందిపై సిరియా దాడి చేసిన నేపథ్యంలో ప్రతీకార దాడులకు పాల్పడినట్లు ఓ అధికారి తెలిపారు. అనుమానిత ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు సిరియాలో ఉన్న అమెరికా సైనిక సిబ్బందిపై దాడి చేశారని, దానికి ప్రతీకారం తీర్చుకుంటామని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల వెల్లడించారు. ఐఎస్ఐఎస్ ఫైటర్లు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆయుధ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా డిఫెన్స్ మంత్రి పీట్ హెగ్‌సేత్ తెలిపారు. ఆపరేషన్ హాక్‌ఐలో భాగంగా ఆ దాడి జరిగినట్లు ఆయన చెప్పారు. ఇదేమీ యుద్ధం కాదు అని, ఇది కేవలం ప్రతీకారం మాత్రమే అని ఆయన అన్నారు. మా శత్రువులను వేటాడామని, వాళ్లను చంపేశామని అన్నారు. ఈ దాడుల పక్రియ కొనసాగుతుందన్నారు. సెంట్రల్ సిరియాలో ఉన్న ఇస్లామిక్ స్టేట్‌కు చెందిన అనేక టార్గెట్లను ధ్వంసం చేసినట్లు ఇద్దరు అమెరికా అధికారులు పేర్కొన్నారు. సెంట్రల్ సిరియాలోని పల్మైరాలోఉన్న దళాలపై జరిపిన దాడుల్లో ఇద్దరు అమెరికా సైనికులు, ఓ ఇంటర్‌ప్రిటర్ మరణించారు. అమెరికా దళాలకు చెందిన సుమారు వెయ్యి మంది సైనికులు ఇంకా సిరియాలోనే ఉన్నారు.

---------

# తిరుమలలో అధ్యయనోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో 25 రోజుల పాటు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు రంగనాయకుల మండపంలో అధ్యయనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జియ్యంగార్లు గోష్ఠిగానం చేస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఉపయోగం లేదు

## పాత పద్దతిలోనే ఉపాధి హామీ కొనసాగాలి -సిపిఎం నేత బివి రాఘవులు డిమాండ్




**విజయవాడ,డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుం దన్నారు. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మించాలన్నారు. అక్కడ పరిశ్రమలకు అనువైన వాతావరణం కూడా ఉందని చెప్పారు.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధప్రదేశ్‌లో ప్రజలు భాగం కావాలి

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా



**ఒంగోలుడిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్)::** ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి !




**డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిదర్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలిసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల పక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యధికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలిసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలిసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

# ఏనుగుల గుంపును ఢీకొన్న రాజధాని

## పట్టాలు తప్పిన 5 బోగీలు.. ప్రయాణికులు సురక్షితం



**గౌహతి,డిసెంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):::** అస్సాంలో శనివారం తెల్లవారు జామున రైలు ప్రమాదం చోటు చేసుకుంది. సైరాంగ్ నుంచి ఢిల్లీ నుంచి బయల్దేరిన రాజధాని ఎక్స్‌ప్రెస్ ఏనుగుల గుంపును ఢీ కొట్టింది. ఈ ఘటనలో 8 ఏనుగులు మృతిచెందగా.. మరోకటి తీవ్రంగా గాయపడింది. ప్రమాదం ధాటికి రైలులోని 5 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నార్త్‌ఈస్ట్ ఫ్రంటియర్ రైల్వే తెలిపింది. రైల్వే, అటవీశాఖ అధికారులు ఘటనాస్థలానికి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా ఈ మార్గంలోని రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన




విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

# మళయాల దర్శకుడు, నటుడు శ్రీనివాసన్ కన్నుమూత



మలయాళ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు, దర్శకుడు, స్క్రీన్ ప్లే రచయిత శ్రీనివాసన్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. నటుడిగా, దర్శకుడిగా, కథా రచయితగా ఐదు దశాబ్దాల పాటు కేరళ చిత్ర పరిశ్రమకు ఆయన సేవలు అందించాడు. 'వడక్కునోక్కియంత్రం', 'చింతవిశిష్టాయ శ్యామల' వంటి చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ అవార్డులను కూడా అందుకున్నారు. శ్రీనివాసన్ ఇద్దరు కుమారులు వినీత్ శ్రీనివాసన్, ధ్యాన్ శ్రీనివాసన్ కూడా మలయాళ చిత్ర పరిశ్రమలో నటులుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నటులు మోహన్ లాల్, మమ్ముట్టి సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ




సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసింద్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

-------------



# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

----------

# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷-లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని




ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

# పవన్‌తో నటించడం ఒక గౌరవం: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా, దర్శకుడు హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న నటి రాశీ ఖన్నా, తాజాగా షూటింగ్ సెట్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన బీటీఎస్ (బిహైండ్ ది సీన్స్) వీడియోలను అభిమానులతో పంచుకున్నారు.తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోలను షేర్ చేసిన రాశీ ఖన్నా, "యాక్షన్ మరియు కట్ మధ్య నిశ్శబ్దం ఉంటుంది. కొన్నిసార్లు నవ్వులు కూడా ఉంటాయి" అంటూ దర్శకుడు హరీశ్ శంకర్‌ను ట్యాగ్ చేశారు. ఈ వీడియోలను చూస్తే, ఆమె షూటింగ్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.గతంలో కూడా పవన్ కల్యాణ్‌తో కలిసి పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నానని రాశీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆయనతో దిగిన ఒక సెల్ఫీని పంచుకుంటూ, ఈ సినిమా తనకు ఎప్పటికీ గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం అని ఆమె తెలిపారు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో రాశీ 'శ్లోక' అనే ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది.మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల మరో కథానాయికగా నటిస్తోంది. వీరితో పాటు పార్తిబన్, కేఎస్ రవికుమార్, రాంకీ, నవాబ్ షా, గౌతమి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో హరీశ్ శంకర్‌తో 'హైపర్', 'బెంగాల్ టైగర్' వంటి చిత్రాల్లో పనిచేసిన రాశీకి, పవన్ కల్యాణ్‌తో ఇది మొదటి సినిమా కావడంతో ప్రాజెక్ట్‌పై అంచనాలు నెలకొన్నాయి.

